తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

మంగళవారం 07 జూలై 2026

పేజీలు : 8

Follow :


## రేపటిలోగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణి

# ప్రక్రియ పూర్తి చేయాలి

### ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి




**కామారెడ్డి ప్రతినిధి జులై 6 (జనంసాక్షి)**

రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎన్యుమరేషన్ ప్రక్రియను రేపటిలోగా పూర్తి చేసి, డిజిటైజేషన్‌ను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్‌ఓలు), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏఈఆర్‌ఓలు)తో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 25 నుంచి ప్రారంభమైన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఫారాలను ఓటర్లు పూర్తి చేసిన అనంతరం వాటిని తిరిగి సేకరించి, సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ఃఊా యాప్‌లో డిజిటైజేషన్ చేయాలని సూచించారు. అవసరమైతే వాలంటీర్ల సహకారంతో ఓటర్లకు ఫారాల పూరణలో సహాయం అందించాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జూలై 20 నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చేపట్టి, ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించకుండా ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం సమర్పించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 99 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తైందని, మిగిలిన ప్రక్రియను రేపటిలోగా పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో డిజిటైజేషన్ ప్రక్రియ కొనసాగుతున్నదని, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌ను పకడ్బందీగా చేపడతామని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లతో కార్యాచరణ ప్రకారం సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు . జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వి. గిరి, ఎల్లారెడ్డి ఆర్డీవో, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, జూలై 6 (జనంసాక్షి):**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 80 దరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను కలెక్టర్ స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు ప్రజావాణిలో అందిన దరఖాస్తులతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కూడా సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా, ప్రతి అర్జీని నిర్దేశిత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వి. గిరి, పీడీసీ రవితేజ, డీఆర్వో పాండు, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా “ఆపరేషన్ ముస్కాన్”

○ బాల కార్మికులు, ఆపదలో ఉన్న వారిని గుర్తించాలి -తల్లిదండ్రుల చెంతకు చేర్చాలి

○ బాధ్యులపై కేసులు నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్ బ్యూరో, జులై 06 (జనంసాక్షి) :** జిల్లాలో ఈ నెల1 నుండి 30 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఆపదలో ఉన్న పిల్లలను రక్షించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈనెల 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న “ఆపరేషన్ ముస్కాన్” కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా తప్పిపోయిన పిల్లలను, బాల కార్మికులను, ఆపదలో ఉన్న చిన్నారులను రక్షించాలని, ఇందుకోసం విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రక్షించిన వారిని తల్లిదండ్రుల చెంతకు చేర్చాలని, లేదా ప్రభుత్వ సదనాలలో ఆశ్రయం కల్పించాలని అన్నారు. గతంలో జరిగిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల్లో గుర్తించిన పిల్లల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకొని నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వారి సంరక్షణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా పోలీస్, మహిళ, శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖలు సమన్వయంతో జిల్లాలో బాల కార్మికులు ఉన్నచోట్లను గుర్తించాలని, నిబంధనలకు విరుద్ధంగా వీరిని నియమించుకున్న వారిపై కేసులు నమోదు చేయాలని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంపై అన్ని కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. గుర్తించిన పిల్లలకు సరైన ఆశ్రయం, భోజనం, వైద్యం వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంపై ప్రతివారం సమీక్ష నిర్వహిస్తామని, ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ అధికారుల జాప్యం పై నిరసన

### మాజీ పర్సన్ ఇంచార్జీ గడ్డం విలాస్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జూలై 6 ( జనంసాక్షి) :**

కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ కు సంబంధించి తెలంగాణ కొ ఆపరేటివ్ ట్రిబ్యునల్, వరంగల్ జారీ చేసిన కీలకమైన ఉత్తర్వుల అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీ పర్సన్ ఇంచార్జీ గడ్డం విలాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ పర్సన్ ఇంచార్జ్ గడ్డం విలాస్ రెడ్డి సోమవారం జిల్లా సహకార అధికారి, అదనపు రిజిస్ట్రార్ ఆఫ్ కొ ఆపరేటివ్ సొసైటీసు, బ్యాంకు సీఈఓకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ... గత యేడు నవంబర్ 1న ప్రకటించిన ఎన్నికల ఫలితాల పై కోర్టు స్టే విధించిందని, ఈ తీర్పుతో ఈ నెల 2న ఎన్నికైన ఆ పాలకవర్గం బ్యాంకు కార్యకలాపాల్లో పాల్గొనడానికి ఎటువంటి హక్కు లేదని తేల్చిందన్నారు. వివాదాస్పద ఎన్నికలకు ముందు ఉన్న పర్సన్ ఇంఛార్జ్ కమిటీయే బ్యాంకు రోజువారీ కార్యకలాపాలను నిర్వహించాలని కోర్టు స్పష్టంగా ఆదేశించిందని పేర్కొన్నారు. కోపరేటివ్ యాక్ట్ ప్రకారం, ఒక పాలకవర్గం గడువు ముగిసినా లేదా కోర్టు ఆదేశాల ద్వారా తొలగించబడిన, మరుక్షణమే కోర్టు నిర్ణయించిన కమిటీకి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. బ్యాంకు పరిపాలన ఒక్క రోజు కూడా పాలకవర్గం లేకుండా, బాధ్యతారహితంగా ఉండకూడదని, కోర్టు ఆదేశాలను, సహకార చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తూ, బాధ్యతలను అప్పగించడంలో జాప్యం చేయడం సరైంది కాదని పేర్కొన్నారు.

## యూరియా కోసం బుక్ చేసుకున్న
# రైతులు తీవ్ర ఇబ్బందులు

**ముస్తాబాద్ జులై 06 (జనంసాక్షి)**



ముస్తాబాద్: అవునూర్ గ్రామంలోని వెంకటసాయి ఫర్టిలైజర్స్ వద్ద యూరియా కోసం బుక్ చేసుకున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపించారు. కొండాపూర్, నామపూర్, గన్నేవానిపల్లె, మొర్రాపూర్, గోపాల్‌పల్లి, సేవాలాల్ తండా, ముస్తాబాద్ తదితర గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం ఉదయం నుంచే షాపు వద్ద వేచి ఉన్నప్పటికీ సరైన స్పందన లభించలేదని వాపోయారు.యూరియా బుక్ చేసుకున్నప్పటికీ ఇతర ఎరువులు కూడా కొనాలి, లేకపోతే బుకింగ్ రద్దు చేసుకోండి అంటూ షాపు యాజమాన్యం ఒత్తిడి చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా ఇప్పుడు ఇవ్వం. సాయంత్రం రండి అంటూ పలుమార్లు తిప్పుతున్నారని ఆరోపించారు. ఉదయం నుంచే రైతులు షాపు ఎదుట వేచి ఉన్నప్పటికీ షాపు తెరవకుండానే యాజమాన్యం వెళ్లిపోయిందని, నాలుగు గ్రామాల నుంచి వచ్చిన రైతులు యూరియా ఇవ్వాలని కోరినా స్పందించలేదని రైతులు పేర్కొన్నారు.అలాగే, మీరు మా దగ్గర ఎందుకు బుక్ చేసుకున్నారు మా గ్రామ రైతులకే యూరియా ఇస్తాం అని యాజమాన్యం చెప్పినట్లు రైతులు ఆరోపించారు. మరోవైపు, యూరియాను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఇచ్చిన బస్తాలకు రసీదులు ఇవ్వకుండా డబ్బులు వసూలు చేస్తూ ప్రశ్నించగా మళ్ళీ రషీద్ లో దిద్దుతున్నట్లు రైతులు ఆరోపణ లు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను పరిశీలించాలని, యూరియాను నిబంధనల ప్రకారం రైతులకు అందుబాటులో ఉంచాలని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్న మల్లవత్ సిరి లాల్, బట్టు పరశురాములు, గన్నె లక్ష్మణ్ నారాయణ రమేష్, ధమ్ సోత్ రవి, ముఖ్య సంతోష్ కొండం ప్రశాంత్ రెడ్డి, కాసారం బాలలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రి, ప్రభుత్వ విప్ చిత్రపటానికి పాలాభిషేకం

**కథలాపూర్, జులై 6 (జనంసాక్షి)**

కథలాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం కడుతున్నారు. ప్రజల గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సంతోషంగా ఉందని కార్యకర్తలు ప్రజలు తెలియజేయడం జరిగింది. సోమవారం రోజు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వేములవాడ నుండి కోరుట్ల వరకు మూడు లైన్ల రోడ్డు నిర్మాణం విధులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కైయితీ నాగరాజు ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి సర్పంచులు ఉప సర్పంచ్లు డైరెక్టర్లు పలు హోదాలో ఉన్న పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# దళితుల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రావ్ ఎనలేని కృషి..

◆ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించింది బాబు జగ్జీవన్ రావు..

**గోదావరిఖని, జనంసాక్షి :**

బాబాసాహెబ్ అంబేద్కర్,భారత రాజ్యాంగాన్ని రాసి దేశంలోని దళిత అణగారిన వర్గాల ప్రజలతోపాటు అన్ని వర్గాల ప్రజలకు దిక్సూచిగా ఉంటే హక్కులను అమలు చేసింది భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ అన్నారు, బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం గోదావరిఖని పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా కార్యదర్శి ఇరుగురాల కృష్ణయ్య జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాల అంకుష్ లతో కలిసి బాబు జగ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు, బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలను దేశంలోని ప్రతి ఒక్క దళిత అనగారిన వర్గాలకు అందేలా బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు, బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనంలోనే, కేంద్ర మంత్రిగా దేశంలోనే 40 సంవత్సరాలు ఎంపీగా కొనసాగిన ఏకైక గొప్ప నాయకుడు అన్నారు, దేశ ప్రధాని కావలసిన జగ్జీవన్ రామ్ కేవలం కుల వివక్ష దళితుడు అన అన్న,కారణంగానే, ఆయనను ప్రధానమంత్రి కాకుండా అడ్డుకున్నారన్నారు జగ్జీవన్ రావ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా కో కన్వీనర్ గజ్జల శశిభూషణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శి ఇరు గురాల కిష్టయ్య, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బొచ్చు శంకర్, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎం ఏ కరీం, డి.ఎస్.పి జిల్లా మాజీ అధ్యక్షులు కనకం గణేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య, ఆకునూరి రాజయ్య, మడిపల్లి శ్రీనివాస్, పుల్లూరి,మహేందర్, ఇందారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జీడికే-11 గన్ లో ప్రమాదం..

◆ స్వల్ప గాయాలతో బయటపడ్డ యాక్టింగ్ ఆపరేటర్..

◆ఆస్పత్రిలో పరామర్శించిన సిఐటియు నాయకులు..



**గోదావరిఖని, జనంసాక్షి :**

సింగరేణి ఆర్ జీ.వన్ పరిధి జీడికే 11వ గనిలో సోమవారం ఉదయం 9 గంటల షిఫ్ట్ ఎల్ హెచ్ డి సెక్షన్ 58 లెవల్ లో సిల్వేరి రాహుల్ (యాక్టింగ్ ఆపరేటర్) కార్మికుడు ఎల్ హెచ్ డి వెహికల్ బొగ్గు అన్లోడ్ చేసి తిరిగి వెళుతుండగా, టాప్ తగిలి ఎల్ హెచ్ డి వెహికల్ కెనాపి ఊడిపోయి ఆపరేట్ చేస్తున్న రాహుల్ ఎడమ భుజం పై నుండి కింద పడింది. అదృష్టవశాత్తు భుజం గీరుకపోయి ప్రమాదం నుంచి బయటపడ్డారు. గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న రాహుల్ ను సిఐటియు బృందం హాస్పటల్ కు వెళ్లి పరామర్శించిన ఆర్జీవన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్ ఈ సందర్భంగా అతని ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది. అదృష్టవశాత్తు ఫ్యాచర్స్ మాత్రం ఏమీ లేవు అని హాస్పటల్ సిబ్బంది తెలియడం జరిగింది. వరుస ప్రమాదాలతో ఉద్యోగస్తులు భయభ్రాంతులకు లోనవుతున్నారని, ఐదో తేదీన 1సిమ్ సీఎం సెక్షన్లో సతీష్ అనే కార్మికుడు అస్వస్థకు గురై పడిపోవడంతో కుడిచేయి కీలు ప్రాంతంలో ఫ్యాక్చర్ అయ్యిందని అధికారులు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు ఒత్తిడి చేసి ప్రైవేటు హాస్పటల్లో ట్రీట్మెంట్ తీసుకోమని ఒత్తిడి చేసిన పరిస్థితి ఉందని ఇట్టి విషయాన్ని, ఎస్ 4 న్యూస్ లో పొద్దున్నే రావడం జరిగిందన్నారు ఈ న్యూస్ మరువక ముందే మరో ఆక్సిడెంట్ జరగడం దురదృష్టకరమన్నారు.కార్మికుల రక్షణ విషయంలో యజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నది నిర్లక్ష్యానికి కారణం ప్రభుత్వ విధానాలని మెండె శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కార్మికులు రక్తాన్ని చాటగా మార్చి కోట్లాది రూపాయలు సింగరేణి సంస్థ లాభాలు సాధిస్తున్నప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ కరెంటు వాడుకొని, రాష్ట్ర విద్యుత్ సంస్థలు బొగ్గు వాడుకొని, బకాయి పడ్డ 56 వేల కోట్ల రూపాయలు చెల్లించకపోవడంతో కార్మికుల జీతాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగవలసిన పరిస్థితి సంస్థకు ఏర్పడిందన్నారు. అంతేకాకుండా రక్షణ పరికరాలు కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అందుకు కారణం సంస్థ వద్ద డబ్బులు లేకపోవడమే కారణమన్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే మరిన్ని ప్రమాదాలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయని ఉద్యోగస్తులందరూ భయభ్రాంతులతో డ్యూటీలు చేయవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంపై సింగరేణి యాజమాన్యం ఒత్తిడి చేసి మనకు రావాల్సిన బకాయిలు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ గౌరవాధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, జంగపల్లి మల్లేష్ , ముల్కల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సిరిసికొండ గ్రామంలో డాక్టర్ పట్టా పొందిన చేటుపెల్లి అక్షయ్

**కథలాపూర్ జూలై 6 (జనం సాక్షి)**

కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన చేట్ పెల్లి అక్షయ్ సోమవారం రోజున ఐఐటీ ఖరగ్ పూర్ 72 వ స్నాతకోత్సవం లో ప్రొఫెసర్ పార్థ సాహ,డీన్ లు ఆనంద్ భట్టాచార్య,గార్గి దాస్ చేతుల మీదుగా పి.హెచ్ డి డిగ్రీ అందుకున్నారు.స్మార్ట్‌రెడ్ అణచివేత పరికరాలు(స్మార్ట్‌రెడ్ సుప్రెషన్ డివైసెస్ ) అనే అంశంపై డాక్టరేట్ ప్రదానం చేశారు. అత్యుత్తమ విద్యాసంస్థ నుండి డిగ్రీ ని పొందడం చాలా ఆనందంగా ఉందని అక్షయ్ అన్నారు. అక్షయ్ 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు చేతన్ విద్యామంధిర్ సిరికొండ లో,7వ తరగతి నుండి 10 తరగతి వరకు గౌతమ్ మాడల్ స్కూల్ జగిత్యాల లో, ఇంటర్మీడియట్,ఇంజనీరింగ్ డిగ్రీ ఐఐఐటీ బాసరలో,ఎంటెక్ నిట్ రాయ్ పూర్ లో ,పి..హెచ్ డి ఐఐటీ ఖరగ్ పూర్ లో చదివినట్లు తెలిపారు. సిరికొండ గ్రామం నుండి చెట్ అక్షయ్ ఉన్నత విద్య ను అభ్యసించి డాక్టరేట్ పట్టా ను పొందడం గ్రామానికి గర్వ కారణం అని అన్నారు.గ్రామ సర్పంచ్ మదాం రవీందర్, ఉప సర్పంచ్ చిట్యాలి మల్లయ్య,గాంధారి శ్రీనివాస్, మల్యాల మారుతి,కాసోజి ప్రతాప్,నీలి శ్రీనివాస్,అల్లే రాందాస్,గణేష్, వెంకటేష్, నర్సయ్య,దొప్పల జలంధర్ ,ప్రశాంత్,గ్రామస్థులు అక్షయ్ ను అభినందించారు.



## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కరీంనగర్ రూరల్, జూలై 7, ( జనం సాక్షి)**

నిర్వహణ పనుల నేపథ్యంలో మంగళవారం ఉదయం, మధ్యాహ్నం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ఉదయం 9 నుంచి 12 గంటల వరకు శాతవాహన కాలనీలో డీటీఆర్ ఏర్పాటు, లైన్ పనుల కారణంగా రేకుర్తి, పాతవాడ, కొత్తవాడ, హనుమాన్‌నగర్, సలేనగర్, వి పార్క్ వెనుక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రేకుర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని సమ్మక్క గద్దెలు, ఐ హాస్పిటల్ ప్రాంతం, ఇందిరమ్మ కాలనీ, స్వామి కాలనీ, షేకబ్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏడీఈ (ఆపరేషన్) రూరల్ కరీంనగర్ గడం రఘు కోరారు.



## లక్ష్మి చేయూత సేవా సంస్థ పాఠ్యపుస్తకాల పంపిణీ

**భీమ్గల్ జులై 6 (జనంసాక్షి):**
భీంగల్ మండలం గోనుగొప్పుల గ్రామంలో సోమవారం రోజున ప్రాథమిక పాఠశాల ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలను లక్ష్మీ చేయూత సేవా సంస్థ నిజామాబాద్ వారు అందించడం జరిగింది. త్వరలో జిరాక్స్ మిషన్ కూడా ఇస్తామని అన్నారని సర్పంచ్ చేపూరు చరణ్ గౌడ్ తెలపడం జరిగింది..ఈ కార్యక్రమంలో లక్ష్మి చేయూత సంస్థ సెక్రటరీ S.శ్రీనివాస్., క్యాషియర్ ం. లక్ష్మణ్.మరియు సభ్యులు ు. శ్యాం కుమార్ ఇట్టి పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. అలాగే కార్యక్రమంలో విద్యా శ్రేయోభిలాషులు చరణ్ గౌడ్ గ్రామ సర్పంచ్ , రాఖీ భూమేశ్వర్ , ఔ. బోజాగౌడ్ గౌడ్ మరియు గట్టు భూమేష్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మరియు పాఠశాల బృందం తరఫున లక్ష్మి చేయూత సేవా సంస్థ వారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది. అని సర్పంచ్ చరణ్ గౌడ్ అన్నారు,

## ఎట్టకేలకు బ్రిడ్జి రోడ్డుకు మోక్షం



**భీంగల్ జులై 6 (జనం సాక్షి ):**
భీంగల్ పట్టణంలో ఈరోజ రాష్ట్ర రథసారధి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చొరవతో ఈరోజు బ్రిడ్జి రోడ్ పనులు ప్రారంభించడం జరిగింది సంవత్సర క్రితం దెబ్బతిన్న బ్రిడ్జ్ రోడ్డును ఈరోజు మోక్షం కలిగింది పనులను ప్రారంభించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బోదిరే నాగమణి స్వామి.వై చైర్ పర్సన్ చంటి లత నర్సయ్య.మాజీ ఎంపీపీ కన్నె సురేందర్.1 వార్డ్ కౌన్సిలర్ నాగేంద్రబాబు 2 వార్డ్ కౌన్సిలర్ అనంతరావు 11 వార్డ్ కౌన్సిలర్ సంగ్య నాయక్.బింగి రాము. శ్రీకాంత్. నవీన్.కిరణ్. సురేష్. ఎల్లయ్య.తదితరులు పాల్గొన్నారు.

## సదాశివనగర్ వడ్డెర సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సదాశివనగర్, జూలై6 (జనంసాక్షి):**
సదాశివనగర్ మండల వడ్డెర సంఘం నూతన కార్యవర్గాన్ని జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, జిల్లా అధ్యక్షులు చెల్ల ఎల్లయ్య ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా దండ్ల సాయిలు, ఉపాధ్యక్షుడిగా ఓర్సు గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా ర్యాపని రమేష్, కార్యదర్శిగా ఓర్సు లక్ష్మణ్, డైరెక్టర్లుగా ఓర్సు నరేష్, హనుమంతు, సలహాదారులుగా ర్యాపని రాజు, పెనుగొండ రాములును ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. వడ్డెర సంఘ అభివృద్ధి, సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. సంఘ బలోపేతానికి ప్రతి సభ్యుడు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, నాయకులు, పెద్ద సంఖ్యలో వడ్డెర సంఘ ప్రతినిధులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.



# విద్యార్థులకు ఎస్ఐఆర్పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**◆తహసీల్దార్ రవీందర్ రావు పిలుపు ◆ ప్రజాస్వామ్య బలోపేతంలో యువత భాగస్వామ్యం కీలకం**



**సిరికొండ, జూలై 6 (జనంసాక్షి):**
సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఄ కళాశాలలో మండల తహసీల్దార్ రవీందర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (యస్ ఐ ఆర్ ) విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్ రావు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం ఉద్దేశ్యం, ఓటరు జాబితా ప్రాముఖ్యత, ప్రజల భాగస్వామ్యం, పౌరుల బాధ్యతలు, సరైన సమాచారాన్ని నమోదు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. సమాజంలో అవగాహన పెంపొందించడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, వారు తమ కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు కూడా ఎస్ఐఆర్పై సరైన సమాచారాన్ని అందించి బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, ప్రభుత్వ కార్యక్రమాలపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడవచ్చని తెలిపారు. విద్యార్థులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇస్తూ, అవగాహనతో కూడిన పౌర సమాజ నిర్మాణంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు.
పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సమాజానికి ఉపయోగపడే ప్రభుత్వ కార్యక్రమాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పౌరస్పృహ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాలలో తరచూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుంటారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ఎస్ఐఆర్కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసి, తమ కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలకు కూడా ఈ సమాచారాన్ని చేరవేసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ కార్యక్రమంలో భాగ స్వాములు కావాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ రావు, ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, పౌరశాస్త్ర అధ్యాపకురాలు హేమలత, ఉపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్లు సాగర్, ఉదయ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కామారెడ్డి బస్టాండ్లో అదృశ్యమైన 13 ఏళ్ల బాలిక - పోలీసుల గాలింపు



**కామారెడ్డి ప్రతినిధిజులై 6 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పల్లపు సంధ్య (13) అనే బాలిక కనిపించకుండా పోయినట్లు పోలీసులు తెలిపారు. ఆమె ఎత్తు సుమారు 4.8 అడుగులు. పోలీసుల వివరాల ప్రకారం, జూలై 3న శుక్రవారం నుంచి బాలిక కనిపించకుండా పోయింది. చివరిసారిగా కామారెడ్డి బస్ స్టాండ్లో కనిపించినట్లు సమాచారం. అప్పటి నుంచి ఆచూకీ లభించకపోవడంతో తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బాలిక ఆచూకీ తెలిసిన వారు వెంటనే కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: ఎస్ హెచ్ ఓ కామారెడ్డి టౌన్ పీఎస్: 8712686145, 7989690865, 9618261947..

## వ్యాపార సంస్థలు కార్మిక శాఖ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**30 రోజుల్లో నమోదు, సకాలంలో పునరుద్ధరణ తప్పనిసరి**

**అసిస్టెంట్ కమిషనర్ డా. ఎం. శశి కుమార్**

**కామారెడ్డి ప్రతినిధి జులై6 (జనంసాక్షి)**
జిల్లాలోని అన్ని రకాల దుకాణాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల యజమానులు, కాంట్రాక్టర్లు కార్మిక శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ డా. ఎం. శశి కుమార్ సూచించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలో కొత్తగా ప్రారంభమైన ప్రతి దుకాణం, వ్యాపార సంస్థ ప్రారంభించిన 30 రోజుల్లోగా కార్మిక శాఖలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే నమోదైన సంస్థలు తమ నమోదును నిబంధనల ప్రకారం సకాలంలో పునరుద్ధరించుకోవాలని సూచించారు. సంస్థలో ఒక్క ఉద్యోగి కూడా లేకపోయినా, యజమాని ఒక్కరే వ్యాపారం నిర్వహిస్తున్నప్పటికీ తెలంగాణ దుకాణాలు, వాణిజ్య సంస్థల చట్టం ప్రకారం నమోదును తప్పనిసరిగా చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రతి యజమాని కార్మిక సంక్షేమ నిధికి నిర్దేశిత మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను నియమించే సంస్థలు, అంతర్రాష్ట్ర వలస కార్మికులను నియమించే సంస్థలు, మోటారు రవాణా కార్మికుల చట్టం పరిధిలోకి వచ్చే రవాణా సంస్థలు, భవన నిర్మాణం మరియు ఇతర నిర్మాణ కార్మికుల చట్టం పరిధిలోని సంస్థలు, బీడీ కార్మికుల చట్టం కిందకు వచ్చే తయారీ యూనిట్లు కూడా కార్మిక శాఖలో నమోదు, లైసెన్సులు, పునరుద్ధరణ ప్రక్రియలను తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలిపారు. ఇందుకోసం తెలంగాణ కార్మిక శాఖ అధికారిక వెబ్సైట్ లేదా మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.జిల్లాలోని అన్ని సంస్థలు తమ వార్షిక, త్రైమాసిక సమీకృత నివేదికలను నిర్ణీత గడువులోగా సంబంధిత కార్మిక అధికారికి సమర్పించాలని, సంబంధిత చట్టాల ప్రకారం రికార్డులు, నమోదుపుస్తకాలను నిర్వహించి తనిఖీల సమయంలో అధికారులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.నిబంధనలు పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నందున యజమానులు అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ కమిషనర్ డా. ఎం. శశి కుమార్ హెచ్చరించారు.



## పోచారంలో 50 ఏళ్ల నిరీక్షణకు తెర.. ప్రత్యేక మినీ రేషన్ షాప్ ఏర్పాటు..

**పెద్ద కొడప్గల్ జూలై 06 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం గ్రామంలో సోమవారం తహశీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ నూతన చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించారు. దీంతో ఇకపై పోచారం గ్రామ ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ గ్రామంలోనే రేషన్ సరుకులను సులభంగా పొందే అవకాశం కలగడంతో సంతోషం వ్యక్తం చేశారు. సుమారు 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న చిరకాల కోరిక నెరవేరడంతో అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టిన అధికారులను గ్రామస్థులు అభినందించారు. పోచారం తండాకు వచ్చే బస్సును గ్రామం వరకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బాలాజీ పటేల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్యామప్ప, తదితరులు పాల్గొన్నారు.





# సిరికొండ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష సోషల్ ఆడిట్

## విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యాస పురోగతిపై క్షుణ్ణ పరిశీలన

**సిరికొండ జూలై 06 (జనంసాక్షి):** సిరికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం సమగ్ర శిక్ష సోషల్ ఆడిట్ బృందం ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. సమగ్ర శిక్ష సోషల్ ఆడిట్ విభాగానికి చెందిన అశ్విని పాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యాస పురోగతి, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, ప్రభుత్వ నిబంధనల అమలు తీరు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, బోధన ప్రమాణాలపై సంబంధిత వివరాలను సేకరించారు. స్పోర్ట్స్ రిజిస్టర్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ రిజిస్టర్లు, హాజరు నమోదులు, ఇతర విద్యా రికార్డులను పరిశీలించి నిర్వహణ తీరును తెలుసుకున్నారు. అలాగే డిజిటల్ క్లాస్‌రూమ్ వినియోగం, విద్యార్థుల అభ్యాస స్థాయి, క్రీడా సౌకర్యాలు, ఆటస్థలం, బెంచీలు, టేబుళ్లు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.



విద్యార్థులతో నేరుగా మాట్లాడి బోధన, అభ్యాస విధానాలు, ఉపాధ్యాయుల బోధన, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి సంబంధిత వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా సోషల్ ఆడిట్ బృందం మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పాఠశాల నిర్వహణ కొనసాగాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతి అంశాన్ని పారదర్శకంగా అమలు చేయాలని సూచించారు. విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని సోషల్ ఆడిట్ బృందానికి అవసరమైన వివరాలు, రికార్డులను అందించారు.




# 27 సర్వే నంబర్ల భూమి బ్లాకింగ్ ను తొలగించాలి

## ఆర్మూర్ సబ్ కలెక్టర్ కి మోర్తాడ్ రైతుల వినతి

**ఆర్మూర్,జూలై 6(జనంసాక్షి):** ప్రభుత్వం కెనాల్ కు సంబంధించి 29 ఎకరాల భూసేకరణ చేసి మూడు వందల ఎకరాల రైతుల భూమిని బ్లాకింగ్ చేసిన వాటిని తొలగించాలని మోర్తాడ్ రైతులు ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా కి ప్రజావాణిలో సోమవారం వినతితో తెలిపారు. భూమి బ్లాకింగ్ లో ఉన్నందున మొత్తం 27 సర్వే నంబర్లకు ఎకరానికి రూ. 6వేల చొప్పున రూ. 20 లక్షల రైతు భరోసా రాలేదని వాపోయారు. ఎలాంటి నోటీసులు లేకుండా రైతు భరోసా నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 29 ఎకరాలకు రైతులు ప్రభుత్వానికి డిక్లరేషన్ ఇచ్చారని వినతిలో పేర్కొన్నారు. ఈ విషయమై మోర్తాడ్ తాహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చామని సబ్ కలెక్టర్ తో విన్నవించారు. రైతులకు నిలిచిపోయిన రైతు భరోసా ఇప్పించి, సర్వే నంబర్లపై అడ్డంకులు తొలగించాలని కోరారు. వినతిని అందించిన వారిలో పి. రాజేశ్వర్, జైడి పెద్ద గంగారెడ్డి, బి. శ్రీనివాస్, జె. రాజారెడ్డి, యు చిన్న భూమన్న, కే. రాజారెడ్డి, బాసల సంతోష్, ఈ రాజేశ్వర్, ఉప్పులూటి గంగారెడ్డి, బూతు పురం మైపాల్, రైతులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి విద్యుత్ అంతరాయం చరవాణిలో వీక్షించిన అధికారులు

**పెద్ద కొడప్గల్ జూలై 06 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ప్రజావాణి వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న సమయంలో పలుమార్లు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ అధికారులు గైర్హాజరు కావడంతో చేసేదేం లేక అధికారులు చరవాణిలో వీక్షించారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి నాణ్యమైన నిరంతర విద్యుత్‌అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంఈఓ ప్రవీణ్ కుమార్, ఆయుర్వేదిక్ ఫార్మసిస్ట్ హరీష్ పాల్గొన్నారు.






# దేగాంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం..

- మోతిబిందు బాధితులకు ఉచిత శస్త్రచికిత్సలు
- ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్న సర్పంచ్ ఇట్టేడి లింగారెడ్డి

**ఆర్మూర్,జూలై 6(జనంసాక్షి):** గ్రామ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దేగం గ్రామ సర్పంచ్ ఇట్టేడి లింగారెడ్డి అన్నారు. ఆలూర్ మండలం దేగాం గ్రామంలో ఎల్వీ ప్రసాద్?ముధోల్ కంటి ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వీడీసీ సహకారంతో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మోతిబిందు ఉన్న రోగులను గుర్తించి వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. మోతిబిందు ఉన్న పేద రోగులకు ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. గ్రామానికి మరిన్ని ఆరోగ్య సేవలను తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ శిబిరం ఏర్పాటుకు సహకరించిన హన్మండ్లు కి, విడిసి సభ్యులకు సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధర్మపురి, వీడీసీ సభ్యులు, వార్డ్ మెంబెర్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# హరితహారం చెట్ల నరికివేతపై కఠిన చర్యలు.. ఇద్దరికి జరిమానా

**పందిమడుగులో రూ.2 వేలు, రూ.1,000 చొప్పున ఫైన్.. రోడ్ల పక్కన చెట్లు నరికితే కేసులు నమోదు చేస్తామని సర్పంచ్, కార్యదర్శి హెచ్చరిక**



**సిరికొండ, జూలై 06 (జనంసాక్షి):** పందిమడుగు గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన చెట్లను అక్రమంగా నరికివేసిన ఇద్దరు వ్యక్తులపై గ్రామపంచాయతీ అధికారులు జరిమానా విధించారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోవింద్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు ప్రస్తుతం పెద్ద చెట్లుగా ఎదిగి గ్రామానికి పచ్చదనాన్ని అందిస్తున్నాయని తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్నాయనే కారణంతో, మరికొందరు వ్యవసాయ భూములకు కంచెలు ఏర్పాటు చేసుకునేందుకు రోడ్ల పక్కన ఉన్న చెట్లను అనుమతి లేకుండా నరికివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ, చెట్లు నరికిన ఒక వ్యక్తికి రూ. 2 వేల జరిమానా, మరో వ్యక్తికి రూ. 1,000 జరిమానా విధించినట్లు తెలిపారు. ఇకపై గ్రామంలో రోడ్లకు ఇరువైపులా నాటిన హరితహారం చెట్లను ఎవరైనా నరికితే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలు చెట్లను సంరక్షించి హరితహారం లక్ష్యాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ గోవింద్, కార్యదర్శి మహేష్ విజ్ఞప్తి చేశారు.



# జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల, విశ్వవిద్యాలయాల విద్యాసంస్థల బంద్

## ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు

**కామారెడ్డి ప్రతినిధి జులై 6 (జనంసాక్షి)** ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించి, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్ని విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు తెలిపారు. సోమవారం కామారెడ్డిలో నిర్వహించిన నిరసన ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను సకాలంలో విడుదల చేయకపోవడంతో రూ. 11 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రతి ఏడాది లక్షలాది మంది విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని, అనేక మంది తమ విద్యా ధ్రువపత్రాలు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్




బకాయిలను చెల్లించి, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెలా ఫీజులు చెల్లిస్తామని గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఖరి కారణంగా ప్రైవేట్ కళాశాలలతో పాటు బడ్జెట్ కళాశాలలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, లెక్చరర్లు ఉపాధి కోల్పోతున్నారని ఆరోపించారు. కామారెడ్డిలో నిర్వహించిన నిరసన ర్యాలీతోనైనా ప్రభుత్వం స్పందించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జూలై 14న నిర్వహించే రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## ఆంటీ రబ్బీస్ వ్యాక్సిన్ పెంపుడు జంతువులకు ఇప్పించాలి

**కథలాపూర్ జూలై 6 జనంసాక్షి**

కథలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెంపుడు కుక్కలు మరియు ఇతర జంతువులు కు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆంటీ రాబిస్ వ్యాక్సిన్ వేయడం జరుగుతుంది పెంచుకునే కుక్కలకు జంతువులకు ఖచ్చితమైన నిబంధనలతో వ్యాక్సిన్ వేయించాలని డాక్టర్ హిమజ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ తెలియజేశారు. సోమవారం రోజున వ్యాక్సిన్ భూషణరావు పేట గ్రామానికి చెందిన కరుణాకర్ రావు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వెటర్నరీ డ్రా.జమున సూపరిండెంట్ ఆఫీస్ రసూల్ పాల్గొనడం జరిగింది.

## ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీనిలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

**పారాల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూసుకోవాలి తహసిల్దార్ బాలయ్య**



**ఇందల్వాయి, జనంసాక్షి**

ఇందల్వాయి మండల కేంద్రంలోని సోమవారం ఇందల్వాయి,గన్నారం, మెగ్యానాయక్ తాండా, కేకే తాండ,తీర్మన్ పల్లి గ్రామాలలో ఎన్యుమరేషన్ ఫారంల పంపిణీ ప్రక్రియను తాహసిల్దార్ బాలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ఎలా చేయాలో వివరించి తెలిపారు. పారాల పంపిణీని వేగవంతం చేయాలని బిఎల్ఓలకు సూచించారు, పారాల పంపిణీ చేసేముందు ఎన్యుమరేషన్ ఫారం స్కాన్ చేసి ఓటర్లకు ఇవ్వాలన్నారు.ఫారాలు ఇచ్చేముందు ఎలా నింపాలో పూర్తి చేయాలో ఓటర్లకు వివరించి చెప్పాలని బిఎల్ఓ లకు సూచించడం జరిగిందన్నరు.ఈ కార్యక్రమంలో ఇందల్వాయి సర్పంచ్ లోకాని గంగమణి గంగారాం, గన్నారం సుజాత శ్రీనివాస్, తీర్మన్ పల్లి సర్పంచ్ చింతల కిషన్, మెగ్యానాయక్ తాండా సర్పంచ్, కేకే తాండ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు, జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ ఎన్ మధుకర్ ను సన్మానించిన పలువురు నాయకులు




**పెద్దపల్లి, జూలై 06 (జనంసాక్షి) :**

పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చి నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ ఎన్ మధుకర్ ని చాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్ మెలుగూరి కమల్, మరియు పెద్దపల్లి కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి కొంకటి లింగమూర్తి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి సమర్థవంతంగా సేవలందించి ప్రజలకు పోలీసులపై నమ్మకం కుదిరేలా మెలగాలని రూరల్ స్టేషన్ కు రావడం సంతోషంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలే కీలకం

### కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాలు ప్రారంభించిన డీఎస్పీ పురుషోత్తం రెడ్డి



**మల్యాల జూలై 6 (జనంసాక్షి)**

శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ, నేరాల ఛేదనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా మల్యాల మేజర్ గ్రామపంచాయతీలో గ్రామంలో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద డీఎస్పీ పురుషోత్తం రెడ్డి ప్రారంభించారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజలు తమ వ్యక్తిగత భద్రతతో పాటు తమ రక్షణ కోసం ప్రతి ఇల్లు,వ్యాపార సంస్థ,దుకాణం, అపార్ట్‌మెంట్ మరియు ఇతర ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదనపు భద్రతను కల్పించే సమర్థవంతమైన సాధనంగా మారాయని అన్నారు. నేరాలను అరికట్టడంలో నేరస్థులను గుర్తించి త్వరితగతిన పట్టుకోవడంలో సీసీ కెమెరాల ద్వారా లభించే దృశ్యాలు అత్యంత కీలకమైన ఆధారాలుగా ఉపయోగపడు తున్నాయని తెలిపారు.సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాందోళనలు ఏర్పడి నేరాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. నేరాలు మరియు ఇతర సంఘటనల విచారణలో సీసీ కెమెరాల ఫుటేజీ కీలక సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ రాజ్‌కుమార్,ఎస్ఐ సందీప్, గ్రామ సర్పంచ్ జయ,ఎంపీవో ఆమని, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర స్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.11 లక్షల విరాళం

**వేములవాడ, జూలై 6 (జనంసాక్షి):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదాన ట్రస్టుకు హను మ కొండ జిల్లా పరకాలకు చెందిన చంద్రమౌళి కమల దంపతులు రూ.11 లక్షల విరాళాన్ని అందజేశారు.దేవస్థానం పీఆర్వో కార్యాలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) రమాదేవి కి వారు చెక్కు రూపంలో విరాళాన్ని అందించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వారికి స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదం అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రోటోకాల్ అధికారి అశోక్ కుమార్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు." అన్నదానం మహాదానం" అనే సనాతన ధర్మ సూత్రాన్ని ఆచరిస్తూ నిత్యాన్నదాన ట్రస్టుకు ఉదారంగా విరాళం అందించిన దాతలను ఆలయ అధికారులు అభినందించి, స్వామివారి అనుగ్రహం వారికి, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.



# సీఎం గారు వికాస్‌ను ఆదుకుంటారా

- ◆సభ కార్యక్రమంలోనే లక్ష రూపాయల అందజేత..
- ◆అన్నింటికి నేనున్నానని భరోసా ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి..
- ◆కంటి ఆపరేషన్ వికాస్ కు ఇప్పటివరకు జరగలేదు అంటున్న తల్లి..





సోను సూద్ జగ్గారెడ్డిని కలిసిన వికాస్ మరియు తల్లిదండ్రులు..

**గాంధారి జూలై 6 జనంసాక్షి**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు 2023 మార్చి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రలో భాగంగా టి పి పి సి అధ్యక్ష హోదాలో గాంధారి మండలం లో నిరుద్యోగుల నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రస్తావించారు. ఇదే తరుణంలో ఒక్క పాటతో పిసిసి అధ్యక్ష హోదాలో వచ్చిన రేవంత్ రెడ్డి వికాస్ పాడిన పాటకు సభాస్థల్లోనే అంధుడైన వికాస్ కు ఆదుకుంటానని మాట ఇచ్చి లక్ష రూపాయల నగదును అందజేశారు.

సీఎం గారు వికాస్ ను ఆదుకుంటారా...

వికాస్ పాడిన పాట కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కి కాంగ్రెస్ ప్రభుత్వం గురించి పొగుడుతూ పాడడంతో ఈ పాట ఇంకా అభిమానులకు కార్యకర్తలకు చేరువైందని వికాస్ పాటకు మంత్రముగ్ధుడైన రేవంత్ రెడ్డి సభాస్థల్లోని ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్ కు పోటాపోటీగా బీఫామ్ అందుకునే దశలో ఉన్న వడ్డేపల్లి సుభాష్ రెడ్డి కి చెప్పడంతో అప్పటికప్పుడే లక్ష రూపాయలు నగదు అందజేయడం జరిగింది. అంతేకాకుండా వికాస్ కు కంటి ఆపరేషన్ పూర్తిగా చేయిస్తానని, ఇందిరమ్మ ఇల్లు కట్టించే దిశగా చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చాడు అంతేకాకుండా వికాస్ కు తప్పకుండా ఆపరేషన్ చేయిస్తానని మాట ఇచ్చారు.

**అసలు ఎవరు వికాస్..**

**వికాస్ ముఖ పరిచయం..**

కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లోని లొంక తండ గ్రామానికి చెందిన కవిత లక్ష్మణ్ దంపతులకు జన్మించిన వికాస్ పుట్టిన రెండు సంవత్సరాలకు కంటిచూపు కోల్పోయాడు. వికాస్ 15 సంవత్సరాల వయసులోనే ఎన్నో పాటలు పాడి ఎంతో మంది ద్వారా మన్ననలు పొందాడు. ఒకే ఒక్క పాట ద్వారా కొన్ని కోట్ల మందిని ఆదరాభిమానాలను చేరుకొని అందరి మదిలో చెరగని ముద్ర వేసుకున్నాడు. చాలా పాటలు పాడిన కానీ ఒకే ఒక్క పాటతో అందరి మనసు కొల్లగొట్టాడు. ఆ పాట వింటే రైతన్న పడుతున్న శ్రమను కళ్ళకు కట్టినట్టు చూపించే భావజాలంతో ఉంటుంది. అన్నా మా రైతు అన్న అనే పాట కోట్లలో వీక్షకులు చూడడం జరిగింది. సోనూసూద్ వికాస్ ప్రతిభను చూసి ప్రత్యేకంగా ఆల్బమ్ పాట పాడించడంతో అది అనేకమందికి గుండెలను హద్దుకుంది. సోను సూద్ కూడా తప్పకుండా తర్వాత సహాయంగా చేస్తానని నగదు రూపంలో కొత్త డబ్బులు కూడా అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని కూడా కలిశామని జగ్గారెడ్డి కూడా తనవంతు సాయంగా నగదు అందజేయడం జరిగిందని వికాస్ తల్లిదండ్రులు తెలిపారు. అయితే వికాస్ కంటి ఆపరేషన్ కు చాలా డబ్బులు ఖర్చవుతుంది అని వీటన్నింటి వికాస్ కంటి ఆపరేషన్ కి ఉపయోగిస్తామని తల్లిదండ్రులు కవిత లక్ష్మణ్ తెలిపారు.

కంటి ఆపరేషన్ ఇప్పటికి జరగలేదు తల్లి కవిత.. సీఎం క్యాంప్ ఆఫీస్ చుట్టూ ఎన్నోసార్లు తిరిగామని స్వయానా పీసీసీ అధ్యక్షుడిగా వచ్చి నేడు సీఎంగా రేవంత్ రెడ్డిని కలిసిన తప్పకుండా చేయిస్తానని అన్నారు కానీ రెండు సంవత్సరాలు దాటుతున్న ఇంకా వికాస్ కంటి చూపు గురించి కొద్దిగా ఆలోచించండి సార్ అంటూ సిఎం రేవంత్ రెడ్డి మీడియా ముఖంగా కోరుతున్నారు.

# విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ధర్నా.. ప్రభుత్వ వైఖరిపై విమర్శలు



**కరీంనగర్ టౌన్, జూలై 6, ( జనం సాక్షి)**
తెలంగాణలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా చేపట్టింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను భారీగా కుదించే ప్రయత్నాలను విరమించుకోవాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు కాకుండా మహిళా సంఘాల ద్వారానే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు జీవో నంబర్ 7, 8, 9లను రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంపెల్లి అరవింద్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంజన , జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, ఇసాక్, సహాయ కార్యదర్శి బోగేష్, గట్టు ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, రోహిత్ సందేశ్ నరేష్ నాయకులు సాయి మనోజ్, సింగ్, మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికుల ఆన్‌లైన్ నమోదు

## పెండింగ్ వేతనాల చెల్లింపుకు డిమాండ్

**కరీంనగర్ టౌన్, జూలై 6, ( జనంసాక్షి)**
గ్రామపంచాయతీ కార్మికుల పేర్లను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ, జిల్లాలో 200 మందికిపైగా కార్మికులు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు కాకుండానే ఏళ్లుగా ఎంపీడబ్ల్యూ వర్కర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. వారికి రెండు నెలల నుంచి 18?20 నెలల వరకు వేతన బకాయిలు ఉన్నాయని ఆరోపించారు. సర్పంచులు, గ్రామస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వేతనాలు చెల్లించకుండా కార్మికులను వేధిస్తున్నారని విమర్శించారు.జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి వారికి కూడా బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత వంటి సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రతి నెల 10వ తేదీలోపు కార్మికుల ఖాతాల్లో వేతనాలు జమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాచర్ల మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు ఎలకపల్లి సారయ్య, రుద్రారపు నాంపల్లి, గాజర్ల రాజు, వడ్లూరి లక్ష్మీనారాయణ, మైస లక్ష్మి, కోయడ సమ్మయ్య, ములుగురి ప్రేమ్ కుమార్‌తో పాటు వివిధ మండలాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## 8న జిల్లా స్థాయి అస్మిత ఖేలో ఇండియా వెయిట్‌లిఫ్టింగ్ ఎంపిక పోటీలు

**కరీంనగర్ కల్చరల్, జూలై 6 ( జనం సాక్షి)**
జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న కరీంనగర్ సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి అస్మిత ఖేలో ఇండియా వెయిట్‌లిఫ్టింగ్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు అంతటి శంకరయ్య, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి తెలిపారు.సబ్‌జూనియర్, జూనియర్ బాలికలు, సీనియర్ మహిళల విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులను ఈ నెల 12న కోదాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారిణులు ఈ నెల 8న మధ్యాహ్నం 2.30 గంటలకు ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోతో హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు 98491 14956 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## రాజాపూర్‌లో పశువులకు ఉచిత టీకాలు

శంకరపట్నం జూలై 6 జనం సాక్షి
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం లంపీ స్కిన్ డిసీజ్ (ముద్ద చర్మ వ్యాధి) నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొంకటి రవి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుపోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ, పశువులను లంపీ స్కిన్ డిసీజ్ నుంచి రక్షించేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్యాధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మొత్తం 128 ఆవులు, దూడలకు లంపీ స్కిన్ డిసీజ్ నివారణ టీకాలు వేశారు. టీకాల కార్యక్రమాన్ని పశువైద్యాధికారి డా.అబ్దుల్ హన్నాన్ ఆధ్వర్యంలో సిబ్బంది హాజర్ హుస్సేన్ నిర్వహించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న టీకాల కార్యక్రమాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



# రామగుండంలో ఈఎస్ఐ ఆస్పత్రికి రూ.100 కోట్ల నిధులు సిద్ధం

○ స్థల సేకరణ, నిర్మాణంలో జాప్యం..

○ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం కొరకు 2018లోనే కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసింది. అయినప్పటికీ 8 ఏళ్లు గడిచినా స్థల సేకరణ సమస్య, నిర్మాణంలో పూర్తిగా జాప్యం జరుగుతోంది.ఈ విషయమై సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి రామగుండం స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది.అనంతరం ప్రతినిధులు మద్దెల దినేష్, దుర్గం నగేష్, గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ, ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆస్పత్రి స్థల సేకరణ మరియు నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల అసంఘటిత రంగంతో పాటు లక్షలాది కార్మికులకు వైద్య సేవలు దూరమవుతున్నాయని తెలిపారు. దేశానికి బొగ్గు, విద్యుత్, ఎరువుల ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి ఇప్పటికీ పూర్తి స్థాయి ఈఎస్ఐ ఆస్పత్రి అందుబాటులోకి రాకపోవడం ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక అగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించినా, రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని ఆమోదించినా, జిల్లా స్థాయిలో జాప్యం కారణంగా వేలాది మంది కార్మికులు నేటికీ నాణ్యమైన వైద్య సేవలకు దూరమవుతున్నారని వారు పేర్కొన్నారు.పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి కార్మికుల ఆరోగ్య భద్రత అత్యంత కీలకమని, పూర్తి స్థాయి ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు వల్ల వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రతినిధులు పేర్కొన్నారు. కనుక రామగుండంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంది సుజాత, కొండు రమాదేవి, వై. లెనిన్, కె. రవి తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ నర్సయ్య యాదవ్ సేవలు చిరస్మరణీయం: చాడ వెంకటరెడ్డి




**కరీంనగర్ టౌన్, జూలై 6, (జనంసాక్షి)**
కార్మికులు, కర్షకుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు యోధుడు కాల్వ నర్సయ్య యాదవ్ సేవలు చిరస్మరణీయమని సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం బొమ్మకల్‌లో నిర్వహించిన కాల్వ నర్సయ్య యాదవ్ 7వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం, చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, హమాలీ కార్మికుడిగా ప్రస్థానం ప్రారంభించిన నర్సయ్య యాదవ్ కార్మికుల హక్కులు, వేతనాల పెంపు కోసం నిరంతరం పోరాడి ప్రముఖ కార్మిక నాయకుడిగా ఎదిగారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో కార్మిక సంఘాల బలోపేతంతో పాటు సీపీఐ పార్టీ విస్తరణకు విశేష కృషి చేశారని చెప్పారు. అలాగే గొర్రెలు, మేకల పెంపకం వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించి వారి అభిమానాన్ని చూరగొన్నారని పేర్కొన్నారు.సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన నర్సయ్య యాదవ్ జ్ఞాపకార్థం ఈ ప్రాంతంలో కార్మిక భవనాన్ని నిర్మించి “కాల్వ నర్సయ్య యాదవ్ భవన్”గా పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయినీ అశోక్, పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, నలువాల సదానందం, కాల్వ నర్సయ్య యాదవ్ కుటుంబ సభ్యులు కాల్వ లక్ష్మి, శ్రీనివాస్, నవీన్, జ్యోతి, మల్లేశం, గొర్రెలు?మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము అశోక్, సీపీఐ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు జంగ తిరుపతి, సాయవేణి రాయమల్లు, తంగెళ్ల సంపత్, ఆవునూరి రమేష్, కడారి భీరయ్య, జక్కుల ఆగయ్య, చిగుళ్ల శ్రీనివాస్, అల్లేపు రాజు, కొమురయ్య తదితరులు పాల్గొని కాల్వ నర్సయ్య యాదవ్ సేవలను స్మరించుకున్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి, బోర్ల శంకుస్థాపన

### కస్తూర్బా పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ఇల్లంతకుంట జూలై 06(జనంసాక్షి )

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇల్లంతకుంట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపత్కాలంలో ఆరోగ్యం బాగా లేక ప్రైవేట్ హాస్పిటల్ లొ వైద్యం చెహించుకునే నీరుపేదలకు ముఖ్యమంత్రి సహానిది( సీఎంఆర ఎఫ్)ఊరటానిస్తుదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలొ 91మందికి 26,17,000రూపాయలు మంజూరు కాగా వాటి చెక్కులను రూపంలో లబ్ధిదారులకు అందజేశారు . అనంతరం గ్రామంలో బోర్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రజలకు తాగునీటి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తదనంతరం కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు మధ్యాహ్నం భోజనం సమయం లొ పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఇందులో ఎంపీడీఓ శశికళ ఎమ్మార్వో సురేష్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మామిడి రాజు, ఐరెడ్డ్ మహేందర్ రెడ్డి చంద్ర రెడ్డి,అంతగిరి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రెసిడెన్షియల్, గురుకుల, బీసీ, ఎస్సి, ఎస్టి హాస్టల్ సమస్యలపై

### టిఆర్ఎస్వి, బీవిఎఫ్ ఆధ్వర్యంలో వినతి

**బోధన్, జూలై 6 ( జనంసాక్షి ) :**

ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకుల ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అలాగే వర్షాకాలం ప్రారంభం అవడంతో విద్యార్థులకు అనారోగ్య బారిన పడకుండా సరైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బోధన్ ఆర్డీవోకు టిఆర్ఎస్వి, బీవీఎఫ్ నాయకులు వినతి పత్రం అందించారు. బీసీ ఎస్సీ ఎస్టీ ప్రభుత్వ హాస్టల్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో నైట్ టైం లో వార్డెన్ వాచ్మెన్ లు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. గతంలో బోధన్ పట్టణ కేంద్రంలో ఒక ప్రభుత్వ హాస్టల్లో వార్డెన్ అలాగే వాచ్మెన్ లేని సందర్భంలో విద్యార్థులు వాగ్వాదం పెట్టుకొని జరిగిన గొడవలో ఒకరు ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగిందని అలాంటి చర్యలు మరోసారి పునరావృతం కాకుండా సంబంధిత సిబ్బందికి రాత్రి వేళలో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సంబంధిత అధికారులు ప్రతి నెలకొకసారి తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బోధన్ పట్టణ అధ్యక్షులు వడ్ల సతీష్ చారి బహుజన విద్యార్థి ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు సిరివెసు సంతోష్ పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రజలకు మానేరు ఇసుకను వెయ్యి రూపాయలకే అందివ్వాలి

○లేనట్లయితే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం

○బిజెపి పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు

**జమ్మికుంట, జులై 6 (జనం సాక్షి):**

జమ్మికుంట కి తలమానికంగా ఉన్నటువంటి మానేరు ఇసుకను స్థానిక ప్రజలకు, ప్రభుత్వం నిర్మిస్తున్నటువంటి ఇళ్ళకు ఇసుకను సులభంగా తక్కువ ధరకు అందించాలని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేపట్టారు,ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, టంగుటూరి రాజ్ కుమార్ లు మాట్లాడుతూ ఇసుక కొరతను సృష్టించి స్థానిక ఎమ్మెల్యే,కాంగ్రెస్ ప్రభుత్వం మానేరు నుంచి హైదరాబాద్ తో పాటు ఇతర పట్టణాలకు ఇసుకను అక్రమంగా లారీల్లో తరలించి కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ళకు ఇసుకను బ్లాక్ మార్కెట్లో 8000 వేల రూపాయల వరకు ఇస్తూ, పేద




ప్రజల నుంచి దాదాపు ఐదు వేల రూపాయల వరకు దోపిడీ చేస్తున్నారని, ఒక ఇల్లు నిర్మాణానికి ఇరువై ట్రిప్పులు ఇసుక అవసరమైతే ఐదు వేల చొప్పున దాదాపు లక్ష రూపాయలు కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో తీసుకుంటున్నారని ఎద్దేవా చేసారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని జమ్మికుంట ప్రజలకు గతంలో లాగా వేయ్యి రూపాయల లోపు ఇసుకను అందివ్వాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇసుక మాఫియా పై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ డివిజన్ ప్రజావాణిలో 9 ఫిర్యాదులు

**బోధన్, జూలై 6 ( జనంసాక్షి ) :**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా 9 ఫిర్యాదులు వచ్చాయి. ఈ మేరకు వ్యవసాయ పొలాలకు నీటి సరఫరా గురించి మొదలుకొని, పొలం పాస్ బుక్ నేమ్ కరెక్షన్, ఉద్యోగం ఇప్పించటం గురించి, అక్రమ కట్టడం గురించి, ప్రభుత్వ ఆసుపత్రి నందు వస్తున్న తప్పుడు క్యాన్సర్ ప్రపోజల్స్ గురించి, ప్లాస్టిక్ శుద్ధి చేసే కేంద్రం ఏర్పాటు గురించి, చెత్త ను సేకరించే క్రమం లో తలెత్తుతున్న ఫీసు వసూలు ఆరోపణలు గురించి, ప్రభుత్వ హాస్టల్ ల లో సౌకర్యాలు-ఇన్స్పెక్షన్ ల మొదలగు సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగింది. ఆర్డిఓ విజయ కుమారి సమస్యలపై స్పందించి సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## అంజన్న క్షేత్రంలో ఘనంగా జ్యేష్ఠాభిషేకం

**మల్యాల జూలై 6 (జనం సాక్షి)**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని ఆలయాచార సంప్రదాయాల ప్రకారం స్వామివారికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు,అర్చనల తో వైభవంగా నిర్వహించారు. పవిత్ర జలాలు,పాలు, పెరుగు,తేనె,నెయ్యి,పండ్ల రసాలతో పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారిని విశేషంగా 108 కలశాలను అలంకరించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవంలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.అంజనారెడ్డి, అధికారులు,అర్చకులు,వేద పండితులు, సిబ్బందిపాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ కి ఘన నివాళులు అర్పించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**కరీంనగర్ అర్బన్, జులై 6 (జనంసాక్షి) :**

"ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా, ఒకే ప్రధాని" అనే సమున్నత లక్ష్యంతో కాశ్మీర్ సమగ్రత కోసం తన ప్రాణాలను బలిదానం చేసిన భారతీయ జనసంఘ్ వ్యవ స్థాపకులు, ప్రాతఃస్మరణీయులు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కరీంనగర్ నగరంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. నగరంలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో వేడుకను నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... అవిభాజ్య భారత్ కోసం డా. ముఖర్జీ పరితపించారు. దేశ విభజన సమయంలో పశ్చిమ బెంగాల్ భారత్‌లో అంతర్భాగంగా ఉంచడంలో ఆయన పాత్ర అత్యంత కీలకం అని జమ్మూకాశ్మీర్ పూర్తిస్థాయి విలీనం కోసం ఆయన చేసిన పోరాటం, బలిదానం చిరస్మరణీయం. 2019లో ఆర్టికల్ 370, 35(ఎ)ల రద్దు ద్వారా ఆయన త్యాగానికి సరైన నివాళి అర్పించడం జరిగిందని అన్నారు. స్వతంత్ర భారత తొలి పారిశ్రామిక శాఖ మంత్రిగా దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, సింద్రీ ఫెర్టిలైజర్ ప్లాంట్ వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి దేశ పారిశ్రామిక ప్రగతికి బలమైన పునాదులు వేశారు. అలాగే, అతి పిన్న వయసులోనే కలకత్తా యూనివర్సిటీ ఉప కులపతిగా బాధ్యతలు చేపట్టి, విద్యావ్యవస్థలో భారతీయ విలువలకు పెద్దపీట వేశారని తెలిపారు. రాజకీయ సిద్ధాంతాలను పక్కనబెట్టి కేవలం దేశ పురోగమనం కోసమే నెహ్రూ మంత్రిమండలిలో చేరినప్పటికీ, జాతీయ ప్రాధాన్యత ఉన్న అంశాల్లో తన భావాలకు భిన్నంగా జరుగుతోందని భావించినప్పుడు ఏమాత్రం వెనుకాడకుండా మంత్రి పదవిని త్యాగం చేసిన



గొప్ప నిబద్ధత ఆయనదని కొనియాడారు. 1943 బెంగాల్ క్షామం, 1942 మిడ్నాపూర్ తుఫాను విపత్తుల సమయం లో ప్రజల ఆకలి తీర్చడానికి, ఆశ్రయం కల్పించడానికి ఆయన స్వయంగా సహాయక కార్యక్రమాల్లో పాల్గొని మానవతా దృక్పథాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. చేసే పనిని శ్రద్ధగా, అర్థవంతంగా చేయండి. ఏ పనీ అర్ధాంతరంగా వదిలేయకండి అని ఆయన యువతకు ఇచ్చిన పిలుపు నేటికీ ఆచరణీయం అన్నారు. నేడు మనం నిర్మించుకుంటున్న 'వికసిత్ భారత్' డా. ముఖర్జీ ఆశయాలకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి సునీల్ రావు తో పాటు పలువురు బీజేపీ నాయకులు పండుగ నాగరాజు, ఉపేందర్, ఆంజనేయులు, రవి, మహేందర్, రోహిత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలపై విశ్వాసం చాటిన కానిస్టేబుల్ రవి

### ప్రభుత్వ బడిపై నమ్మకంతో.. కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచిన కానిస్టేబుల్ రవి

**కామారెడ్డి ప్రతినిధి, జూలై6, (జనంసాక్షి)**

ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంపొందించాలంటే ముందుగా తామే ఆదర్శంగా ఉండాలని భావించిన ఓ పోలీస్ కానిస్టేబుల్ తన కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బక్కనోళ్ళ రవి తన కుమారుడు బక్కనోళ్ల పృథ్వీక్‌ను తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతిలో సోమవారం చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన తాను ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విశ్వాసం ఉంచడం ద్వారా సమాజానికి సానుకూల సందేశం ఇవ్వాలనేదే తన ఉద్దేశమని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రవి కుటుంబాన్ని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని, కానిస్టేబుల్ రవి తీసుకున్న నిర్ణయం మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## కొత్తగట్టు ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారులు

○గ్రామాల్లో జ్వరాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలి

○ఇంటింటా ఫీవర్ సర్వేలు నిర్వహించాలి

○శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలి-జిల్లా అధికారులు

శంకరపట్నం జూలై6 జనం సాక్షి:

శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు ఆరోగ్య ఉపకేంద్రాన్ని జిల్లా వైద్యశాఖ అధికారులు డా.ఉమాశ్రీ (పిఓడిటిటి), డా.హిమబిందు (డిటిసిఓ) సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించి జ్వర లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించి దోమల నివారణ చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అంటువ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఆరోగ్య ఉపకేంద్రంలోని సేవలు, రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో పల్లె దవాఖాన ఎంఎల్‌హెచ్‌పీ వడ్లకొండ అనిల్, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు వివరాల ఖచ్చితత్వానికి ప్రాధాన్యం

### చిన్న వాల్గొట్‌లో ప్రత్యేక ఏనుమారేషన్ కేంద్రం

**సిరికొండ, జూలై 6 (జనం సాక్షి):**

సిరికొండ మండలంలోని చిన్న వాల్గొట్ గ్రామంలో ప్రత్యేక ఏనుమారేషన్ కార్యక్రమం పారదర్శకంగా, ఖచ్చితత్వానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ కొనసాగుతోంది. ఓటరు వివరాల్లో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఫారాల నమోదు చేపడుతున్నారు.గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏనుమారేషన్ కేంద్రంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించారు. గ్రామానికి వివాహం చేసుకుని వచ్చిన మహిళల వివరాలతో పాటు ప్రతి ఓటరు స్వగ్రామ పోలింగ్ బూత్ నంబర్, ఓటర్ కార్డు, ఆధార్ తదితర వివరాలను పూర్తిగా ధృవీకరించి మాత్రమే ఫారాలను నమోదు చేస్తున్నారు. అవసరమైన పత్రాలను పరిశీలించి వివరాలు సరిపోలిన తర్వాతే నమోదు ప్రక్రియ కొనసాగుతోంది.ఈ కేంద్రానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతూ తమ వివరాలను నమోదు చేయించు కుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కేంద్రం రద్దీగా కొనసాగుతుండగా, వృద్ధులు, మహిళలు సైతం సులభంగా సేవలను పొందుతూ సంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. అదేవిధంగా నమోదు ప్రక్రియలో ఆధునిక విధానాలను అనుసరిస్తూ అవసరమైన డాక్యుమెంట్లను పరిశీలించి ఖచ్చితమైన వివరాలతో ఫారాలను నమోదు



చేస్తున్నారు. ఆధార్, ఓటర్ కార్డు వంటి పత్రాలను సమగ్రంగా వెరిఫికేషన్ చేసి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో డేటాను సక్రమంగా నమోదు చేస్తున్నారు.తహసీల్దార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. బీఎల్ఓ ఉమారాణితో పాటు జూనియర్ అసిస్టెంట్ సుమలత ప్రజలకు మార్గనిర్దేశం చేస్తూ ఫారాల నింపడంలో సహకారం అందిస్తున్నారు. అలాగే ఫారాలపై ప్రజల్లో ఉన్న అనుమానాలు, అపోహలను నివృత్తి చేస్తూ ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా అవగాహన కల్పిస్తున్నారు.ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలకు బీఎల్ఏలు ప్రేమ్ కుమార్, బాబు ప్రసాద్, కారోబార్ సాయిరాం సహాయం అందిస్తున్నారు. ఉపసర్పంచ్ గోవర్ధన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తూ అవసరమైన సహకారం అందిస్తున్నారు.

ఈ నెల 24వ తేదీ ఏనుమారేషన్ ఫారాల సమర్పణకు చివరి గడువు కావడంతో అర్హులైన ప్రతి ఓటరు గడువులోగా తమ ఫారాలను పూర్తి చేసి ఆన్‌లైన్ నమోదుకు సహకరించాలని బీఎల్ఓ ఉమారాణి విజ్ఞప్తి చేశారు. ఎంత త్వరగా ఫారాలను నింపి సమర్పిస్తే అంత త్వరగా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తవుతుందని, చివరి రోజుల వరకు వేచి ఉండకుండా అవసరమైన పత్రాలతో ప్రత్యేక కేంద్రానికి వచ్చి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు. అలాగే ఫారాలకు సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా బీఎల్ఓలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, ప్రజలు ఎలాంటి అపోహలు లేదా భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

**చొప్పదండి, జూలై 6 (జనం సాక్షి):**



తెలంగాణ రాష్ట్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న విద్యా సంస్థలను బ్యాన్ చేయాలనే డిమాండ్ తో ఈ నెల 10వ తేదీన నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయ వంతం చేయాలని ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల వేణు పిలుపునిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బంద్ కి సంబంధించిన పోస్టర్లను విద్యార్థులు నాయకు లతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇష్టమొచ్చిన రీతిలో నిబంధనలకు విరుధంగా కార్పొరేట్ కాలేజీలు క్యాంపస్లు ఏర్పాటు చేస్తూ విద్యావ్యాపారం చేస్తున్నాయని అన్నారు. సేవ సంస్థల ముసుగులో కొన్ని కార్పొరేట్ సంస్థలు బుక్స్, డ్రెస్సులు ఇతర సామగ్రి కూడా తమ వద్దే కొనలంటూ వ్యాపారాన్ని చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క రక్తాన్ని ఫీజుల రూపంలో తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పటిష్టంగా విద్యాహక్కు, ఫీజు నియంత్రణ చట్టాలను అమలు చేసి రాష్ట్రంలో కార్పొరేట్ భూతాన్ని లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారి ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ బంద్ కు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, సంపత్ , కిట్టు ,సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయాలి

○ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ○ఆయిల్ ఫామ్ తో సిరి సంపదన



**కామారెడ్డి ప్రతినిధి జులై 6 (జనంసాక్షి)**

రైతులకు ఆదర్శంగా నా 12 ఎకరాల వరి సాగును నిలిపివేసి ఆయిల్ ఫామ్ సాగు ప్రారంభించాను

రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు పిలుపు నిచ్చారు.కామారెడ్డి జిల్లాలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో వరి సాగు చేస్తున్న 12 ఎకరాల భూమిలో వరి పంటను నిలిపివేసి ఆయిల్ ఫామ్ సాగును ప్రారంభించి నట్లు ఆయన తెలిపారు. రైతులకు కేవలం సూచనలు ఇవ్వడం మాత్రమే కాకుండా, తానే ఆచరించి చూపాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో భూగర్భ జలాల పరిరక్షణ, నీటి వినియోగం తగ్గింపు, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తోందన్నారు. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ వంటి వాణిజ్య పంటలకు భవిష్యత్తులో మంచి మార్కెట్‌తో పాటు స్థిరమైన ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం వరి సాగులో సాగునీటి వినియోగం అధికంగా ఉండటంతో పాటు ఉత్పత్తి వ్యయం కూడా పెరుగు తోందని, మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు నీటిని ఆదా చేసే పంటల సాగుపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా దీర్ఘకాలికంగా అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల వైవిధ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులకు శాస్త్రీయ సలహాలు అందిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చేందుకు అవసరమైన ప్రోత్సాహకాలు, సాంకేతిక సహకారం అందిస్తోందన్నారు. రైతులు ప్రభుత్వ సూచనలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని ఆకాంక్షించారు.రైతుల్లో శ్వాసం పెంపొందించడమే తన లక్ష్యమని, అందుకే ముందుగా తన వ్యవసాయ క్షేత్రంలోనే పంట మార్పు చేపట్టానని షబ్బీర్ అలీ గారు తెలిపారు. రైతులు కూడా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయిల్ ఫామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.





## సాతారంలో పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనుల పరిశీలన

**మల్లాపూర్:జూలై06(జనం సాక్షి )**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ సివిల్ నిర్మాణ పనులను రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, మౌలిక వసతులను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పనులను నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మల్లాపూర్ ఎంఈఓ దామోదర్ రెడ్డి ఇంచార్జ్ సర్పంచ్ నారాయణ, ప్రధానోపాధ్యాయులు శేషగిరి , భూమేశ్వర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు బొద్దు రాజేష్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కటకం బుచ్చిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాముకాటుతో కౌన్సిలర్ తండ్రి మృతి..

## పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 6 (జనంసాక్షి)**

పాము కాటుకు గురై కౌన్సిలర్ తండ్రి మృతి చెందిన సంఘటన వేములవాడలో సోమవారం తీవ్ర విషాదాన్ని నింపింది. మున్సిపలు పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ ఎల్ల శ్రీనివాస్ తండ్రి రాజయ్య పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, కొండ రాజశేఖర్, మైలారం శ్రీనివాస్,నాయకులు సిరిగిరి శ్రీకాంత్, గుడిసె కరుణాకర్‌లతో కలిసి వేములవాడ ఏరియా ఆసుపత్రికి వెళ్లారు. ఆసుపత్రిలో రాజయ్య పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కౌన్సిలర్ శ్రీనివాస్ ఆయన కుటుంబ సభ్యులను వారు ఓదార్చారు.వారికి ధైర్యం చెబుతూ తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.



## రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు హర్షం

**రుద్రంగి జూలై 6 (జనంసాక్షి)**

రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 సంవత్సరాల క్రితం తనను జడ్పిటిసి గా గెలిపించి అండగనిలిచిన మిడ్జల్ ప్రజలకు కృతజ్ఞత తెలుపుతూ అభివృద్ధి పనులు ఎలా ప్రారంభించారో అదే విదంగా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా తనను 30 సంవత్సరాలు గా ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు అలాగే జడ్పిటిసి గా ఆదరించిన ఉమ్మడి చందుర్తి రుద్రంగి మండలాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకవస్తున్నారని అన్నారు.2 కోట్లతో పోలీస్టేషన్ భవనం,2 కోట్లతో ఏమ్మార్వో ఆఫీసులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తాజాగా రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షణీయమని అన్నారు.రహదారుల నిర్మాణానికి 122 కోట్లు మంజూరు చేయడన్నీబట్టి నియోజకవర్గంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఎంత అభిమానం ఉందో అర్థమవుతుందని అన్నారు.

రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగ నరసయ్య ,నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# టీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో..ఎడపల్లిలో బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి వేడుకలు



**ఎడపల్లి, జూలై 6 ( జనంసాక్షి ) :**

ఎడపల్లి మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని, దళిత జాతి మహోన్నత వ్యక్తి, సమత వాది డాక్టర్ బాబు జగ్జీవన్ రావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డల్లా సురేశ్ మహాజన్ మాట్లాడుతూ, బాబూజీ సేవలను, వారి కష్టాలను, అంటరానితనం మీద ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఈ కుల వ్యవస్థను దాటి ఉప ప్రధానీ స్తాయికి రావడం యావత్ దళితులకు ఎంతో ఆదర్శనీయమన్నారు. అత్యధిక కాలం పార్లమెంట్ సభ్యుడుగా 33 ఏండ్లుగా క్యాబినెట్ మంత్రిగా అరుదైన రికార్డ్ గల బాబూజీ సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారత రత్న పురస్కారాన్ని ప్రకటించాలని డల్లా సురేష్ మహాజన్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఉప సర్పంచ్ మచ్చూరి గంగాధర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బుద్ద పోశెట్టి, జంగం ఎల్లయ్య, జోగ్గరి మోహన్, వార్డ్ మెంబర్ సాయి ఛిరు, శేషా రావ్, అబ్బులు, నాగరాజు, సుధకార్, రమేశ్, సాయి, కాంగ్రెస్ నాయకులు హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

**మంగళ్ పాడ్ గ్రామంలో..**

అలాగే మండలంలోని మంగళ్ పాడ్ గ్రామంలో సోమవారం బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బుద్ద పోశెట్టి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపూరు వీణ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ బాబు, వార్డు మెంబర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాములపేట సగర సంఘం అభివృద్ధికి ఉపాధ్యాయుల చేయూత

**వీణవంక జూలై 6(జనంసాక్షి)**

వీణవంక శ్రీరాములపేట గ్రామ సగర సంఘం అభివృద్ధికి ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయులు చేయూతనందించారు. శ్రీరాములపేట గ్రామానికి చెందిన సగర,ఉప్పర కులస్తులు ఇటీవల గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించుకునేందుకు కొంత భూమిని కొనుగోలు చేశారు. ఆస్థలం కొనుగోలు కోసం,సగరుల అభివృద్ధికి తమ వంతు సహాయంగా గ్రామానికి చెందిన విద్యావంతులు, ఉపాధ్యాయులైన సగర కులానికి చెందిన దేవునూరి కుమారస్వామి సగర,దేవునూరి రఘు సగర,కుర్మిండ్ల సారయ్య సగర లు ముగ్గురు కలిసి రూ.50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సగర కమిటీ,బంధువులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆ గ్రామ సగర సంఘం కమిటీ సభ్యులు దేవునూరి రాజేందర్ సగర,కుర్మిండ్ల మల్లయ్య సగర మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తమ కోరికను మన్నించి సంఘం అభివృద్ధికి వారి సహకారానికి అందించినందుకు గ్రామానికి సగరులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్,కుర్మిండ్ల తిరుపతయ్య సగర,సాంబయ్య, జనార్దన్,ప్రభాకర్,శ్రీనివాస్, అశోక్,రాజుకుమార్ తదితర సగర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి..

## మొక్కలు నాటిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి..

**గోదావరిఖని, జనంసాక్షి :**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాద నాయకులు, దేశ సమైక్యత మరియు సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా స్థానిక బీఎంఎస్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి పాల్గొని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధికి సంకేతంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత కోసం చేసిన త్యాగాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదాకు వ్యతిరేకంగా పోరాడి,ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, రెండు ప్రధానులు ఉండరాదు అనే నినాదంతో దేశ ఐక్యత కోసం ఆయన చేసిన ఉద్యమం దేశభక్తులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.దేశాభివృద్ధి, జాతీయ సమైక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చూపిన మార్గంలో నేటి యువత ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ దేశభక్తి, జాతీయవాద భావజాలంతో ప్రజలకు సేవ చేస్తూ, మహనీయుల ఆశయాల సాధనకు కట్టుబడి ఉందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య బీజేపీ సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనరసయ్య,జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, , బండారి శ్యామ్ పటేల్, అందే రాజ్‌కుమార్ చారి, పాకాల నరసింహారెడ్డి, పంగ రవి, బుంగ మహేష్, జక్కన బాలు, శిలారపు కళ్యాణ్, ఏరుగొండ తిరుపతి, గుండబోయిన సంతోష్, గుండబోయిన వెంకటేష్, గొడుగు సమ్మయ్య, సుంకరి



సురేష్, పానుగంటి అశోక్, గద్దం సురేష్, హనుమండ్ల వెంకటేష్, అంకరి భరత్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను స్మరించుకుంటూ, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా పలువురు నాయకులు, కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.



## బఫర్ జోన్లో కట్టిన ప్రహరీ గోడ కూల్చివేత..

**వేములవాడ (జనంసాక్షి)**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని రెండవ బైపాస్ రోడ్ లోని 11వార్డులో బఫర్ జోన్లో కట్టిన ప్రహరీ గోడను సోమవారం కూల్చివేశారు. తహసీల్దార్ జయంత్ కుమార్ మాట్లాడుతూ మూలవాగు నుండి వచ్చే నీటి వరద కాలువను అనుకోని నిర్మాణం చేయడంతో అట్టి గోడ నిర్మాణాని కూల్చి వేయడం జరిగిందన్నారు. ప్రహరీ గోడ నిర్మాణానికి మున్సిపల్ అనుమతులు లేవన్నారు. పలుమార్లు మున్సిపల్ అధికారులు నోటీసులు యిచ్చిన యజమాని స్పందిచ్చుకపోవడంతో, ఇరిగేషన్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారుల సమక్షంలో కూల్చడం జరిగిందన్నారు.

## పిచ్చి మొక్కల మధ్య అంబులెన్స్ వృథా అవుతున్న దాత ఔదార్యం

**రుద్రంగి జూలై 6 (జనంసాక్షి)**

రుద్రంగి గ్రామపంచాయతీకి బీజేపీ నేత చెన్నమనేని వికాస్ రావు రెండు సంవత్సరాల క్రితం ఉచితంగా అందించిన అంబులెన్స్ వినియోగానికి నోచుకోకుండా స్థానిక ఇంద్ర చౌక్ ఏరియాలో పిచ్చి మొక్కల మధ్య పడి ఉంది. డ్రైవర్ లేక, నిధులు లేక గత ఏడాదిగా మూలన పడ్డ ఈ వాహనం టైర్లు పంక్చర్ అయ్యి తుప్పు పట్టింది. ఎమర్జెన్సీ అయితే ప్రైవేట్‌కు 5 వేలు కట్టాల్సి వస్తోంది.మండల కేంద్రంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో 108 సేవలను వినియోగంలోకి తెచ్చారు. అప్పటి నుండి ఇట్టి వాహనము వృధాగా పడి ఉంది. ఇకనైనా ఇట్టి వాహనాన్ని ఇచ్చిన దాతగాని, గ్రామ సర్పంచ్ గాని మండలంలోని మారుమూల గ్రామమైన ఉమ్మడి మానాల తాండా గ్రామాల లో వినియోగంలోకి వచ్చే విధంగా ఉప యోగిస్తే ఉమ్మడి మానాల గ్రామాల ప్రజలతో పాటు రుద్రంగి ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రికి రోగులను తరలించడానికి ఉపయోగపడుతుందని గ్రామస్తులు అంటున్నారు. ఇకనైనా అట్టి వాహనాన్ని వినియోగంలోకి తేవాలని మండల ప్రజలు వాపోతున్నారు.సర్పంచ్,అధికారులు స్పందించి అంబులెన్స్‌ను దత్తత తీసుకొనిబాగుచేయించివినియోగంలోకితేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మెట్పల్లి ఎస్సై పబ్బా కిరణ్ కుమార్

**మెట్ పల్లి, జులై 06 (జనంసాక్షి)**




ఫేక్ కాల్స్ పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్‌పల్లి ఎస్సై పబ్బా కిరణ్ కుమార్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తన పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు ఫేక్ కాల్స్ చేస్తూ "తనకు అత్యవసరంగా డబ్బులు అవసరమని, ఫోన్‌పే ద్వారా నగదు పంపాలని" కోరుతున్నట్లు కొందరు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు ప్రజలను, ముఖ్యంగా వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. ఎవరైనా తన పేరుతో లేదా ఇతర అధికారుల పేరుతో డబ్బులు పంపాలని కోరితే వెంటనే నమ్మకుండా, సంబంధిత వ్యక్తిని నేరుగా సంప్రదించి నిజానిజాలు నిర్ధారించుకోవాలని సూచించారు. అలాగే ఇలాంటి ఫేక్ కాల్స్ వచ్చినట్లయితే, సంబంధిత ఫోన్ నంబర్ వివరాలను గుర్తించి వెంటనే 918712656794 ఈ సెల్ నంబర్ ద్వారా తన దృష్టికి తీసుకురావాలని మెటపల్లి ఎస్సై పబ్బా కిరణ్ కుమార్ కోరారు.

## మోత్కులగూడెం ప్రకృతి వనం దగ్గర వంగిన విద్యుత్ స్తంభాన్ని సరిచేయించిన విద్యుత్ అధికారులు..

**జమ్మికుంట, జులై (జనంసాక్షి):**



జమ్మికుంట మండలంలోని మోత్కుల గూడెం,మాచనపల్లి గ్రామాల మధ్య రోడ్డాం ప్రక్కన గల ప్రకృతి వనం వద్ద నాయిని చెరువు చెరువు షికం భూమిలో ఉన్నటువంటి 11 కె.వి లైన్ విద్యుత్ స్తంభం గత వర్షాకాలంలో వర్షపు నీటికి స్తంభం చుట్టూ ఉన్న మట్టినాని కొన్ని రోజుల క్రితం వంగి వైర్లు వేలాడుతుండడంతో గత వారం రోజుల క్రితం మాచనపల్లి గ్రామ ప్రజలు జనం సాక్షి జమ్మికుంట మండల విలేకరి మధుసూదన్ రెడ్డిని సంప్రదించి విద్యుత్తు స్తంభం వంగి వైర్లు వేలాడుతున్న విషయం తెలుపగా ఆట్టి సమస్యపై ఆయన వెంటనే స్పందించి వంగిన విద్యుత్ స్తంభం వద్దకు వెళ్లి ఫోటోలు తీసి జమ్మికుంట పట్టణ ఏ ఈ కి పంపించి సమస్య గురించి తెలిపి మాట్లాడడం జరిగిందని,దీనిపై పట్టణ ఏ ఈ వెంటనే స్పందించి లైన్ ఇన్స్పెక్టర్ గుల్లి రవీందర్ కు సమస్య తెలుపగా ఆయన కాంట్రాక్టర్ ను రప్పించి తన సిబ్బందితో వచ్చి వంగిన విద్యుత్ స్తంభాన్ని జెసిబి సహాయంతో సరి చేయించడం జరిగిందని వారన్నారు. విద్యుత్ స్తంభం వంగిన విషయాన్ని జనం సాక్షి విలేఖరి మధుసూదన్ రెడ్డికి తెలిపిన వెంటనే ఆయన ఏ ఈ తో మాట్లాడి సమస్యను క్లియర్ చేసినందుకు మాచనపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశమన్నారు.



## డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు కార్యకర్తలకు స్ఫూర్తి

### బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్

**ముస్తాబాద్ జులై 06 (జనంసాక్షి)**

డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ.స్వాతంత్ర్యం అనంతరం దేశ రాజకీయాల్లో జాతీయవాదానికి బలమైన పునాదులు వేసిన మహానేత డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. దేశ సమైక్యత, జాతీయవాద సిద్ధాంతాల కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించి దేశభక్తి భావజాలానికి రాజకీయ రూపం ఇచ్చిన గొప్ప దార్శనికుడని, ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండరు అనే నినాదంతో జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి వ్యతిరేకంగా పోరాడి భారత సమైక్యత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడని కొనియాడారు.డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చూపిన జాతీయవాద మార్గమే నేడు భారతీయ జనతా పార్టీకి బలమైన పునాదిగా నిలిచిందని, ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు కాసోడి రమేష్, ఉప సర్పంచ్ కోలా కృష్ణా, వార్డు మెంబర్ మరుగల వేణుగోపాల్, పప్పుల శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు ధీటి సత్తయ్య, చిర్రం మహేష్, పున్నం అనిల్, దొరగండ్ల చంద్రశేఖర్ , యాదగిరి నాయకులు పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

### మాదాపూర్ లో రేషన్ షాప్ ప్రారంభం..

**గన్నేరువరం, జులై 06 (జనంసాక్షి):**

గన్నేరువరం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.గన్నేరువరం మండలానికి 26వ విడతలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు రూ.18,66,500 మంజూరు కాగా, లబ్ధిదారులకు ఇప్పుడు చెక్కుల రూపంలో అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి వైద్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ ఇప్ప నరేందర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్,ఖాసీంపేట గ్రామ సర్పంచ్ కర్నే చంద్రయ్య, చీమలకుంటపల్లి సర్పంచ్ జంగటి ప్రకాష్, మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి,జిల్లా నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరిపూర్ణ చారి, మండల మహిళా అధ్యక్షురాలు జెల్ల రాజేశ్వరి, నాయకులు,మార్గం మల్లేశం,కల్లెం మల్లా రెడ్డి, తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మాదాపూర్ లో రేషన్ షాప్ ప్రారంభం..**



గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చౌక ధరల దుకాణాన్ని సోమవారం మానకొండూర్ శాసనసభ్యుడు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందుకే కొత్త రేషన్ షాపులను మంజూరు చేసి గ్రామాల్లోనే సరుకులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రేషన్ షాపుల ద్వారా అందించే నిత్యవస సరకుల తూకంలో మోసం చేస్తే, సరుకులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,మాదాపూర్ సర్పంచ్ మాదరి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు సునిల్, మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, మాతంగి అనిల్,జెల్ల రాజేశ్వరి,అంజి తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరులో అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదు

## పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**భిక్కనూరు జూలై 06 (జనంసాక్షి):** గ్రామపంచాయతీ పాలకవర్గం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ భిక్కనూరు గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందే మహేందర్ రెడ్డి,అందే నరేందర్ రెడ్డి కలిసి బాధితులు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు సమర్పించారు.

ఫిర్యాదుదారుల కథనం ప్రకారం, గ్రామపంచాయతీ పరిధిలోని నేషనల్ హైవే పక్కన సర్వే నంబర్ 1017లో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే అక్రమంగా షెడ్ నిర్మాణం చేపట్టారని,దీనికి గ్రామపంచాయతీ కార్యదర్శి పూర్తి సహకారం అందించారని ఆరోపించారు.

ఈవిషయమై పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శికి, అలాగే ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఫిర్యాదులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని బాధితులు పేర్కొన్నారు.అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగానే జిల్లా కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లాల్సి వచ్చిందని తెలిపారు.గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై అధికారులు కళ్లు మూసుకోవడం వెనుక కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమ నిర్మాణాలకు సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేశారు.అంతేకాకుండా, గ్రామపంచాయతీ కార్యదర్శి విధి నిర్వహణలో జరిగినట్లు తాము ఆరోపిస్తున్న ఇతర అక్రమాలకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తున్నామని,త్వరలోనే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పూర్తి ఆధారాలతో సహా ఫిర్యాదు చేసేందుకు



సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.ఈ ఆరోపణలపై జిల్లా యంత్రాంగం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను వెలికితీయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# సహకార వారోత్సవాల ముగింపు వేడుకలు

**ఘనంగా నిర్వహణసహకార సంస్థల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి జిల్లా సహకార అధికారి ఎన్. శ్రీనివాసరావు**

**నిజామాబాద్, జూలై 7 (జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వం సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వారం రోజులుగా నిర్వహించిన సహకార వారోత్సవాల ముగింపు వేడుకలు సోమవారం నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగ భూషణం వందే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సహకార అధికారి ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత ఐదేళ్లలో సహకార శాఖ ప్రవేశపెట్టిన సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు, సహకార సంఘాల బలోపేతం, పరస్పర సహకారం,



జవాబుదారీతనం, నాయకత్వ వికాసం వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. సహకార సంఘాలు సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందించాలని, ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పనిచేస్తే సంఘాలతో పాటు సహకార బ్యాంకుల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రతి సహకారవాది పట్టుదల, లక్ష్యసాధన, అంకితభావంతో సహకార సంస్థల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. సహకార వారోత్సవాల సందర్భం గా ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వ హించిన "కోఆపరేటివ్ మూవ్‌మెంట్ ఇన్ ఇండియా" అంశంపై వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు మృదుల, అక్షర, అమన్‌లకు జ్ఞాపికలు, ప్రోత్సాహక పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉన్నతాధికారులు, బ్యాంకు సిబ్బంది, సహకార శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# పచ్చదనం పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

## జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ ముదిరాజ్ పాల్గొని మొక్కలు నాటారు

**భిక్కనూరు జూలై 06 (జనంసాక్షి):** పచ్చని చెట్లు పరిసరాల శుభ్రత వ్యక్తిగత శుభ్రత తోనే ప్రజలు సంపూర్ణ



ఆరోగ్యవంతులుగా ఉంటారని హైదరాబాద్ జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ముదిరాజ్ అన్నారు, సోమవారం మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మొక్కలకు నీరు పోసి వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి పరిరక్షణతోనే కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనాన్ని భావితరాలకు అందించవచ్చని పేర్కొన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ,వనమహోత్సవం కేవలం ఒకరోజు కార్యక్రమం కాదని, ప్రతి ఇంటి నుంచి పచ్చదన ఉద్యమం ప్రారంభమైతేనే పర్యావరణ పరిరక్షణ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. యువత, విద్యార్థులు మొక్కల సంరక్షణలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి.ఆంజనేయులు,సర్పంచ్ చేపూరి రాణి రాజు,ఉపసర్పంచ్ వినోద్ కుమార్ గౌడ్, సొసైటీ చైర్మన్ నాగర్తి భూమిరెడ్డి,విడిసి అధ్యక్షులు సూర్యకాంత్ రెడ్డి,రవీందర్ రెడ్డి,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# రాయితీపై కంది విత్తనాలు

**కోనరావుపేట(జనంసాక్షి):** రాయితీ పై 04 క్వింటాళ్ల ఎల్ఆర్‌జీ 52 రకం కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కోనరావుపేట మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రాయితీపై కంది విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డ్ జిరాక్స్ తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# విద్యార్థుల కోసం ఆటో సౌకర్యం ఏర్పాటు

## భూంపల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ చొరవకు గ్రామస్తుల ప్రశంసలు

**సదాశివనగర్, జూలై6 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామం నుంచి భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రోజూ వెళ్లే 15 మంది విద్యార్థుల రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులతో చర్చించి వారి సహకారంతో విద్యార్థుల కోసం ఆటో సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.ఆటో సౌకర్యం అందుబాటులోకి రావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలకు చేరుకునేలా చేసిన ప్రధానోపాధ్యాయుల సేవాభావాన్ని గ్రామస్థులు అభినందించారు. లింగంపల్లి గ్రామ సర్పంచ్ లావణ్య?రమేష్, ఉపసర్పంచ్ గంగాధర్, భూంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ రాజయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు విశేష సహకారం అందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థుల చదువుకు రవాణా సమస్య అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో గ్రామస్తుల సహకారంతో ఈ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహకరించిన లింగంపల్లి, భూంపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులకు భూంపల్లి జడ్పీ హైస్కూల్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్‌తో పాటు ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఉమాదేవి, ముత్తన్న, హైమావతి, మాలతి, చింతల లింగం పాల్గొన్నారు.

# ఉత్తమ సొసైటీగా అడ్లూరు ఎల్లారెడ్డి

## సీఈవో లింగమూర్తికి జిల్లా సహకార అధికారి రామ్మోహన్ చేతుల మీదుగా అవార్డు




**సదాశివనగర్, జూలై 6 (జనంసాక్షి)**

జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉత్తమ సొసైటీగా ఎంపికై ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా సీఈవో లింగమూర్తికి జిల్లా సహకార అధికారి రామ్మోహన్ ప్రశంసాపత్రం, అవార్డును అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన సేవలు అందించడం, పారదర్శక పాలన, సభ్యులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో అడ్లూరు ఎల్లారెడ్డి సొసైటీ ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు.అవార్డు అందుకోవడం పట్ల సీఈవో లింగమూర్తి ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ గుర్తింపు సొసైటీ పాలకవర్గం, సిబ్బంది, సభ్య రైతుల సమిష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార శాఖ అధికారులు, సొసైటీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు పాల్గొని లింగమూర్తిని అభినందించారు.

# మండల అభివృద్ధికి భారీగా నిధులు

**- రూ. కోటి ఇరువై మూడు లక్షల మంజూరు**
**- ప్రభుత్వ విప్‌కు మండల అధ్యక్షుడు మానుకసత్యంకృతజ్ఞతలు**



**కోనరావుపేట(జనంసాక్షి):** పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అనే సామెతను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు మానుక సత్యం అన్నారు. ప్రజా పాలనలోనే మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కోటి 23 లక్షలను మంజూరు చేసిందని అందులో భాగంగానే, కోనరావుపేట రూ.17 లక్షలు,మర్తనపేట రూ.15 లక్షలు,నాగరం రూ.30 లక్షలు, బావుసాయిపేట రూ.13లక్షల యాభై వేలు,మామిడిపల్లి రూ.5లక్షలు, వెంకట్రావుపేట రూ.30 లక్షలు,మరిమడ్ల రూ.11లక్షలు,మల్కాపేట లక్ష యాభై వేల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని సత్యం పేర్కొన్నారు. మంజూరైన నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్లను ఆయా గ్రామాల సర్పంచులకు ప్రజాప్రతినిధులకు అందజేయడం జరిగిందని అన్నారు. భారీగా నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌కు సత్యం కృతజ్ఞతలు తెలిపారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## - జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి

**కాల్వశ్రీరాంపూర్,జూలై 06(జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరిలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించారు.కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన ఏ లక్ష్మి తమ గ్రామ నందు ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయా పోస్ట్ తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన మహంకాళి వీరమ్మ, గొట్టె లింగమ్మ సర్వేనెంబర్ 294 నందు ప్రభుత్వం తరఫున ఉమ్మడిగా బోర్వెల్ ఏర్పాటు చేయుట గురించి దరఖాస్తు చేసుకోగా ఈడీఎస్సీ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.మంథని పట్టణం రాఘవ ఊర్ల నగర్ కు చెందిన భీమనపల్లి సురేందర్ తన కుమార్తెకు ఏదైనా బిసి గురుకుల పాఠశాలలో 8వ తరగతి నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా గురుకుల పాఠశాల సొసైటీ అధికారుల కొరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ , సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ డి.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలు యువతకు ఆదర్శం

## - సామాజిక ఉద్యమకారుడు కొంకటి లింగమూర్తి మాదిగ

**పెద్దపల్లి,జూలై 06 (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సామాజిక ఉద్యమకారుడు కొంకటి లింగమూర్తి మాదిగ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగ లింగమూర్తి మాట్లాడుతూ, జీవితాంతం అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానేత బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి ఉప ప్రధానిగా ఎదిగి దళితులకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. చిన్నతనం నుంచే కులవివక్షను ధైర్యంగా ఎదిరించి సమానత్వం కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు.కార్మిక, వ్యవసాయ, రక్షణ తదితర కీలక శాఖల మంత్రిగా దేశానికి విశిష్ట సేవలందించారని కొనియాడారు. పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించి బంగ్లాదేశ్ విముక్తికి మార్గదర్శిగా నిలిచారని తెలిపారు.అత్యవసర పరిస్థితిని (ఎమర్జెన్సీ) వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేశారని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌తో కలిసి సామాజిక న్యాయం కోసం పనిచేసిన బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని లింగమూర్తి మాదిగ పిలుపునిచ్చారు.

# సి సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ కప్పల ప్రవీణ్

**ఎలిగేడు,జూలై 06(జనంసాక్షి) :**



సోమవారం ఎలిగేడు గ్రామంలో గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ వార్డు సభ్యులు,గ్రామ నాయకులతో కలిసి సి సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.దీనికి గాను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు ఎలిగేడు గ్రామ పంచాయతీ కి ఈ జీ ఎస్ ద్వారా 20 లక్షల రూపాయలను మంజూరు చేసారు.దానిలో భాగంగా 5 లక్షల రూపాయలతో సి సి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ప్రవీణ్ ప్రారంభించారు .ఎలిగేడు గ్రామానికి 20 లక్షల రూపాయల సీ సీ రోడ్ల కోసం కెటాయించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావుకు సర్పంచ్ ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ కప్పల ప్రవీణ్ ,ఏ ఈ రవీందర్,ఉప సర్పంచ్ నరేష్,వార్డు సభ్యులు నరేందర్,మాజీ ఉప సర్పంచ్ కోరుగంటి వేంకటేశ్వర రావు,నాయకులు మనోహర్ రావు,బూర్ల సత్యనారాయణ,ముంజంపల్లి రాకేష్,బండ రమేష్,తంగెళ్ల శ్రీధర్,బుర్ర శ్రీనివాస్,కవ్వంపల్లి నరేందర్,బాసంపల్లి వినోద్, రవి,సాయి,అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఏవో సంధ్య,ఉపాధ్యాయులు కుమార్

## - ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం

**పెద్దపల్లి,జూలై 06(జనంసాక్షి) :**
ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లల్లో క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో పాటు వారిపై అత్యధిక శ్రద్ధ కనపరుస్తున్నామని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు.సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయన ఉపాధ్యాయులతో కలిసి శ్రీరాంపూర్ మండల వ్యవసాయ అధికారిని తొట్ల (ముస్కె) సంధ్య, అంకంపల్లి పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తున్న బండారి కుమార్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వ్యవసాయ అధికారిని సంధ్య తన కూతురు విహాన్సీ, బండారి కుమార్ తన ఇద్దరు కూతుళ్లు ఆధ్యా, రియాలను ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయించి, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన, శాస్త్రీయ మైన విద్యా విధానాలను అమలు చేస్తూ, అక్కడి ఉపాధ్యాయులు పిల్లల్ని అద్భుతంగా తయారు చేయడం గమనించిన వారు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వారు కృషి



చేస్తున్నారు. వీరిద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఎందరికో ఆదర్శనీయులు.వీరిని గ్రామం, మండలం, జిల్లాలోని ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగులకు, ఇతరులకు వీరిద్దరూ ఆదర్శంగా పిలవడం పట్ల వారు మిక్కిలి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పంట చేను లాంటి ప్రభుత్వ పాఠశాలలను వదిలి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పిల్లల్ని పంపించడం ఘోరమైన విషయమన్నారు. నేతిబీరలో నెయ్యి ఉండనట్లే, ప్రైవేట్ పాఠశాలల్లో ఏమీ లేదని, 'దూరపు కొండలు నునుపు' అన్నట్లుగా తల్లిదండ్రులు అక్కడ ఏదో ఉందని భ్రమ పడుతున్నారన్నారు. చదువుతోపాటు అక్కడ కనీస సౌకర్యాలు కూడా సరిగా లేవని స్వయాన ఒక విద్యాశాఖ అధికారే చెబుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది. పిల్లల్ని బాగా చదివించి, వారిని క్రమ శిక్షణగా ఉంచుతూ అద్భుతమైన ఫలితాలు సాధించినందుకు గాను ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రెండుసార్లు 'బెస్ట్ స్కూల్ అవార్డు' పొందిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మండల వ్యవసాయ అధికారిణి సంధ్య, టీచర్ బండారి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, బండారి శంకర్, పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

# 9, 10వ తరగతి బీసీ విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల ఆహ్వానం

## - జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి

పెద్దపల్లి,జూలై 06(జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న 9వ, 10వ తరగతి బీసీ, ఈబీసీ విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరానికి ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం కింద అర్హులైన డే స్కాలర్ విద్యార్థులకు సంవత్సరానికి రూ.4,000 స్కాలర్షిప్ అందజేయనున్నట్లు తెలిపారు.ఈ మొత్తంలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తాయని పేర్కొన్నారు.అర్హులైన విద్యార్థులు ముందుగా గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎన్ ఎస్ పీ ఓ టి ఆర్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకుని, ఆధార్ నంబర్ లేదా అత్తింటికేషన్ ద్వారా 14 అంకెల ఓ టి ఆర్ (వన్ టైమ్ రిజిస్ట్రేషన్) నంబర్ పొందాలని సూచించారు.అనంతరం సమీప మీసేవా కేంద్రంలో(ఓటిఆర్)నంబర్‌తో పాటు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి ఈ పాస్ పోర్టల్‌లో ఫ్రెష్ లేదా దరఖాస్తు నమోదు చేయించుకోవాలని, మీసేవా కేంద్రంలో బయోమెట్రిక్ ధృవీకరణను తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలిపారు.పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,నోడల్ అధికారులు విద్యార్థుల దరఖాస్తులను ఈ పాస్ పోర్టల్‌లో పరిశీలించి ధృవీకరించి, అర్హులైన బీసీ, ఈబీసీ విద్యార్థుల దరఖాస్తులను జిల్లా బీసీ అభివృద్ధి అధికారికి ఆన్‌లైన్‌లో పంపించాలని సూచించారు.జిల్లా బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసి విద్యార్థుల నమోదు, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం బిల్లులను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని పేర్కొన్నారు.అర్హులైన బీసీ, ఈబీసీ విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే (ఎన్ ఎస్ పి)ఓ టి ఆర్ నమోదు పూర్తి చేసి, మీసేవా కేంద్రం ద్వారా ఈ పాస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లోని అర్హులైన ప్రతి విద్యార్థి స్కాలర్షిప్‌కు దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీసీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల సీజ్

## - అనుమతులు లేకుండానే తరగతులను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూలు యజమాన్యం

## - 8,9,10 తరగతులను సీజ్ చేసిన మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య

**సుల్తానాబాద్, జూలై 06 (జనంసాక్షి) :**



గత కొంతకాలంగా మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల అనుమతులు లేకుండా నిర్వహి స్తుండడంతో ం మండల విద్యాధికారి సీజ్ చేశారు.ప్రభుత్వ అనుమతి లేకుండా 8, 9, 10వ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల ప్రిన్సిపల్ ను మండల విద్యాధికారి రాజయ్య హెచ్చరించారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య యూపీఎస్ పాఠశాల కు నర్సరీ నుండి 7వ తరగతి వరకు మాత్రమే ప్రభుత్వ అనుమతి ఉంది. కానీ ఈ విద్యా సంవత్సరంలో 8వ, 9వ, 10వ తరగతులు నడుపుటకు ప్రభుత్వ అనుమతి పొందకుండానే 8వ , 9వ, 10వ తరగతులు నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ దృష్టికి వచ్చింది.ప్రభుత్వ అనుమతి లేకుండా ఉన్నత తరగతులను నిర్వహించడం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధం. సంబంధిత పాఠశాల యాజమాన్యం వెంటనే ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న 8వ, 9వ, 10వ తరగతులను నిలిపివేసి, విద్యాశాఖ నిబంధనలను పాటించాలని, వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారుల నుండి అనుమతి మంజూరు చేయించుకొని 8వ, 9వ, 10వ తరగతులు నిర్వహించాలని కోరారు.లేని పక్షంలో సంబంధిత పాఠశాల పై ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు విద్యాశాఖ నిబంధనల ప్రకారం తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య హెచ్చరించారు.

# టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీకి కాంట్రాక్టర్ల వినతి పత్రం

- టెండర్, ఆర్థిక, పరిపాలనా సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి
- అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్



**సుల్తానాబాద్,జూలై 06(జనంసాక్షి) :** టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న టెండర్, సాంకేతిక, పరిపాలనా,ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం టీజీ ఎన్పీడీసీఎల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ని సోమవారం,కలిసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ల ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రస్తుతం అమలులో ఉన్న టెండర్ షెడ్యూల్ రేట్లను మార్కెట్ ధరలకు అనుగుణంగా సవరించాలని కోరారు. అగ్రిమెంట్ పూర్తయిన వెంటనే పనుల స్థలాలను (సైట్ హ్యాండోవర్) సకాలంలో అప్పగించడంతో పాటు, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఎస్టిమేట్లు రూపొందించాలని వినతి పత్రంలో కోరారు.లైన్ క్లియరెన్స్ అలవెన్స్, కార్పొరేషన్ మున్సిపాలిటీ ప్రాంతాల అలవెన్సులను మంజూరు చేయాలని, శాఖ సరఫరా చేసే మెటీరియల్ రేట్లలో ఉన్న వ్యత్యాసాలను సవరించాలని కోరారు. అగ్రిమెంట్‌లో లేని అదనపు పనులను సంబంధిత అనుమతుల అనంతరం మాత్రమే అప్పగించాలని, స్థానిక అభ్యంతరాలు రైట్ ఆఫ్ వే సమస్యల పరిష్కార బాధ్యతను శాఖే తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని శాఖే భరించాలని, శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు సంబంధించిన ఖర్చులను కూడా శాఖే భరించాలని విజ్ఞప్తి చేశారు. పనుల కాలపరిమితి పొడిగింపును ఆలస్యం లేకుండా మంజూరు చేయడంతో పాటు,రన్నింగ్ బిల్లులు, ఫైనల్ డివియేషన్ బిల్లులు, ఫైనల్ బిల్లులను పూర్తిస్థాయిలో సకాలంలో చెల్లించాలని కోరారు. అన్ని రకాల కాంట్రాక్ట్ పనులకు ఏకరీతి బిల్లింగ్ విధానాన్ని అమలు చేయాలని, కార్మిక వేతనాల వార్షిక సవరణను అమలు చేయాలని, అధికారుల మధ్య సమన్వయం సహకారాన్ని మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, డిఫెక్ట్ లయబిలిటీ కాలాన్ని ప్రస్తుతం ఉన్న నిబంధనల నుంచి ఆరు నెలలకు తగ్గించాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కాంట్రాక్టర్లు ప్రస్తావించిన అన్ని అంశాలను



సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైన మేరకు దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాంట్రాక్టర్ల ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ రావు, ఉపాధ్యక్షులు లింగారావు, శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,మహేందర్ రెడ్డి, నరేష్ రెడ్డి, భాస్కర్,రఘు,ఓ. శ్రీనివాస్, మాధవ రెడ్డి, ఫణిధర్, దత్తాత్రేయ రెడ్డి, కోటి, సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు నిర్భయంగా తమ సమస్యలు తెలపాలి

## - షీ టీం మెంబెర్ స్వప్న. వివరాలు గోప్యంగా ఉంచుతాం



ఎలిగేడు,జూలై 06(జనంసాక్షి) : మహిళలు భయపడకుండా నిర్భయంగా తమ సమస్యలు తెలపాలని, షీ టీం మెంబెర్ స్వప్న తెలిపారు.సోమవారం,రామగుండం సి. పి ఆదేశాల మేరకు పెద్దపల్లి షీ టీమ్ ఎలిగేడు మండలంలోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో విద్యార్థులకు షీ టీమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ, మహిళల భద్రత చైల్డ్ సేఫ్టీ, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, టీనేజ్ గురించి తెలిపారు.మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్సురించి ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే,బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ దేవేందర్ షీ టీమ్ సభ్యులు, సురేష్,మౌనిక,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# గొప్పసంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

**సుల్తానాబాద్,జూలై 06(జనంసాక్షి) :**

సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్, 40 వ వర్ధంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణం లో డా. బీ ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో డా. బీ ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆరెపల్లి రాహుల్,దళిత సంఘాల నాయకులు న్యాతరి ప్రభాకర్,ఆరెపలి ఇలా రావు,న్యాతరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఆరెపల్లి రాకేష్, ఎనగందుల నాంపల్లి, పల్లె శ్రీనివాస్,న్యాతరి దుర్గయ్య, ఆరెపల్లి రితీష్,న్యాతరి రమేష్,ఆరెపల్లి కిషోర్,వెంకటేష్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు



**ఎలిగేడు,జూలై 06(జనంసాక్షి) :**

మండలంలోని పలు గ్రామాలకు చెందిన 6 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ. 6,00,696/- విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం స్థానిక నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుపంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, తహసిల్దార్ యాకయ్య, మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు ఓటరు కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలి- సర్పంచ్ రమాదేవి

**ఎలిగేడు,జూలై 06(జనంసాక్షి) :**

సోమవారం ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామంలో జరుగు తున్న ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రమాదేవి సంపత్ ఆధ్వర్యములో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమము నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఎస్ ఐ ఆర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ, ప్రజలు అందరు ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని,తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు .ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువ కలిగిన ఆయుధం అన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యాతాయుతంగా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ బొడిగె శివకృష్ణ గౌడ్ ,పంచాయతీ కార్యదర్శి అశోక్ ,బిఎల్‌వో ఓదేశ్వరి,గ్రామ ప్రజలు ఉన్నారు.

